తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | బుధవారం - 21 - మే - 2025 | సంపుటి : 2 | సంచిక : 360 | పేజీలు : 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in

## పెళ్లి విందు నుంచి తిరిగి వస్తూ
# ఘోర రోడ్డు ప్రమాదం
### నలుగురు మృతి, ఆరుగురి పరిస్థితి విషమం

- నేషనల్ హైవే పై ఆగి ఉన్న లారీని ఢీకొన్న ఘటన
- ప్రమాద సమయంలో బస్సులో 50 మంది ప్రయాణికులు
- మృతులు రంగారెడ్డి జిల్లా చందనవెల్లి గ్రామానికి చెందినవారు.. మృతుల వివరాలు విడుదల చేసిన పోలీసులు
- లారీ డ్రైవర్ పరారిగా గుర్తింపు – ట్రాఫిక్ రెండు గంటలు నిలిచిపోయిన ఘటనతో హైవే పై తీవ్ర అంతరాయం
- క్షతగాత్రులకు ప్రథమ చికిత్స – స్థానిక ఆసుపత్రికి తరలింపు, సహాయక చర్యలు చేపట్టిన పోలీసులు



వివరాలు 2లో..

## కాళేశ్వరం ప్రాజెక్ట్ వివాదం
# కేసీఆర్ సహా మాజీ మంత్రులకు విచారణ నోటీసులు

- జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ కీలక చర్య
- కమిషన్ విచారణలో కీలక మలుపు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సహా నోటీసులు జారీ
- కేసీఆర్‌కు జూన్ 5న, హరీశ్‌రావుకు జూన్ 6న, ఈటల రాజేందర్‌కు జూన్ 9న విచారణకు హాజరు కావాల్సిందిగా ఆదేశాలు
- మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బరాజ్‌ల నాణ్యతపై సీరియస్ ప్రశ్నలు, విచారణ దాదాపు పూర్తి
- రిపోర్టు సమర్పణకు ముందు ఇంకా కీలక వ్యక్తుల వాదనలు వినాలనే ఉద్దేశంతో కమిషన్‌కు ప్రభుత్వం రెండు నెలల గడువు ఇచ్చింది
- ఆర్టికల్ 21, సెక్షన్ 311 ఆధారంగా నోటీసుల జారీ – ఇప్పటికే పలువురు ఉన్నతాధికారుల విచారణ పూర్తయింది
- కేసీఆర్‌తో హరీశ్‌రావు భేటీ





(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు)

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి జరుగుతున్న విచారణలో మంగళవారం కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలపై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ విచారణ జరుపుతున్న సంగతి తెలిసిందే. కాగా ఇప్పటికే పలువురు ఉన్నతాధికారులు, ఇతరులను కమిషన్ విచారించింది. తాజాగా మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావుకు నోటీసులు జారీ చేసింది.

జూన్ 5వ తేదీన విచారణకు హాజరుకావాలని తెలిపింది. బీఆర్ఎస్ హయాంలో మంత్రులుగా పనిచేసిన హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌లకు సైతం నోటీసులు ఇచ్చింది. ముగ్గురికీ వేర్వేరుగా మూడు పేజీలున్న నోటీసులను మెసెంజర్ ద్వారా అలాగే రిజిస్టర్ పోస్టులోనూ పంపింది. వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని సూచించింది. జూన్ 6న హాజరుకావాలని హరీశ్‌రావుకు, 9వ తేదీన రమ్మని ఈటల రాజేందర్‌కు తెలిపింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బరాజ్‌ల నిర్మాణంలో అవకతవకలు జరిగాయని అనుమానిస్తున్న ప్రభుత్వం, సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించేందుకు గత ఏడాది మార్చిలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. బరాజ్‌ల నాణ్యతపై కూడా విచారించాలని సూచించింది. దీనిపై దాదాపుగా విచారణ పూర్తి చేసిన కమిషన్, రెండుమూడు రోజుల్లో నివేదిక ఇచ్చేందుకు సిద్ధమవుతోందని భావిస్తున్న తరుణంలో.. కమిషన్ గడువును మరో రెండు నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.

మిగతా 2లో..

# బెంగళూరులో భారీ వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తం
### హైదరాబాద్‌కూ హెచ్చరికలు

- ఇంటెన్స్ రైన్స్‌తో బెంగళూరు నగరం జలమయం.. ట్రాఫిక్ జామ్‌లు, ప్రమాదాలు పెరుగుతున్న పరిస్థితి
- అధిక వర్షపాతం, అపార్ట్‌మెంట్లలోకి నీరు చేరడంతో జలదిగ్బంధంలో ప్రజలు
- కర్ణాటకలో 23 జిల్లాల్లో సాధారణం కంటే 60% అధిక వర్షా లు – రెండు వారాలుగా అఖండ వర్ష బీభత్సం



వివరాలు 2లో..

# మెట్రో ప్రయాణికులకు భారీ గుడ్ న్యూస్..
### పెంచిన చార్జీలను భారీగా తగ్గించిన యాజమాన్యం..


(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు)

హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు అదిరిపోయే వార్త. పెంచిన మెట్రో రైలు ఛార్జీలు హైదరాబాద్ మెట్రో రైలు యాజమాన్యం సవరించింది. ఛార్జీలను 10 శాతం తగ్గిస్తూ మెట్రో యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఈ తగ్గిన మెట్రో ఛార్జీలు మే 24 నుంచి వర్తించనున్నాయని ప్రకటన విడుదల చేసింది. వారం రోజుల క్రితం మెట్రో ఛార్జీలను పెంచుతూ హైదరాబాద్ మెట్రో రైలు యాజమాన్యం కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఆ పెంచిన ఛార్జీలు ఈ నెల 17 నుంచి అమల్లోకి వచ్చాయి. గతంలో ఉన్న టికెట్ ధరకు కనిష్ఠంగా రూ.10 నుంచి రూ.12, గరిష్ఠ టికెట్ ధర రూ.60 నుంచి రూ.75గా సవరించారు. ఈ ఛార్జీలను కిలోమీటర్ల వారీగా పెంచారు. మెట్రో ఛార్జీలు పెంచిన దగ్గరి నుంచి ప్రయాణికులు, విపక్షాల నుంచి ధరలను తగ్గించాలని డిమాండ్‌లు వచ్చాయి. దీంతో పెంచిన ఛార్జీలను 10 శాతం తగ్గిస్తూ మెట్రో యాజమాన్యం తాజాగా నిర్ణయం తీసుకుంది.



# సైంటిస్టు జయంత్ నార్లికర్ కన్నుమూత

ప్రముఖ ఖగోళ భౌతిక శాస్త్రవేత్త జయంత్ విష్ణు నార్లికర్ మహారాష్ట్రలోని పూణేలో నేడు (మే 20) కన్నుమూశారు. భారతదేశంలో ఖగోళ భౌతిక శాస్త్ర పరిశోధనలను ముందుకు తీసుకెళ్లడంలో నార్లికర్ గణనీయమైన పాత్ర పోషించారు. విశ్వోద్భవ శాస్త్రం, బిగ్ బ్యాంగ్‌కు ప్రత్యామ్నాయ సిద్ధాంతాల రూపకల్పనలో నార్లికర్ విశేష కృషి చేశారు.



వివరాలు 2లో..

# భారత్ తలచుకుంటే పాకిస్తాన్ మొత్తం పై దాడి చేసే శక్తి ఉంది: ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ డీజీ

ఆపరేషన్ సింధూర్ ద్వారా ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసిన తర్వాత పాకిస్తాన్ భారత్ పై ప్రతి దాడికి ప్రయత్నం చేసింది. అయితే పాకిస్తాన్ భారత్ పై చేసిన దుస్సాహసాన్ని భారత భద్రత దళాలు సమర్థవంతంగా తిప్పికొట్టాయి. డ్రోన్ లు, క్షిపణులను కూల్చేయడంతో పాటు వారికి కీలక సైనిక స్థావరాలను ధ్వంసం చేశాయి.



వివరాలు 2లో..

# వక్ఫ్ చట్టంపై సుప్రీం విచారణలో కీలక వ్యాఖ్యలు – పార్లమెంటు చట్టాల్లో కోర్టుల జోక్యం తప్పదు: సీజేఐ

వక్ఫ్ చట్టంపై గత విచారణ సందర్భంగా, మూడు అంశాలపై మధ్యంతర ఆదేశాలు జారీ చేయడానికి వాదనలు వింటామని ధర్మాసనం పేర్కొంది. వాటిలో వక్ఫ్ బై యూజర్, వక్ఫ్ కౌన్సిల్, స్టేట్ వక్ఫ్ బోర్డులకు ముస్లిమేతరుల నామినేషన్, వక్ఫ్ కింద ప్రభుత్వ భూముల గుర్తింపు వంటివి ఉన్నాయి.




వివరాలు 2లో..

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక

# సైంటిస్టు జయంత్ నార్లికర్ కన్నుమూత

(ఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు)



ప్రముఖ ఖగోళ భౌతిక శాస్త్రవేత్త జయంత్ విష్ణు నార్లికర్ మహారాష్ట్రలోని పూణేలో నేడు (మే 20) కన్నుమూశారు. భారతదేశంలో ఖగోళ భౌతిక శాస్త్ర పరిశోధనలను ముందుకు తీసుకెళ్లడంలో నార్లికర్ గణనీయమైన పాత్ర పోషించారు. విశ్వోద్భవ శాస్త్రం, బిగ్ బ్యాంగ్‌కు ప్రత్యామ్నాయ సిద్ధాంతాల రూపకల్పనలో నార్లికర్ విశేష కృషి చేశారు. పూణేలోని ఇంటర్‌యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రోఫిజిక్స్(ఐయూసీఏఏ) వ్యవస్థాపక డైరెక్టర్‌గా పేరొందారు. 1938, జూలై 19న మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో జన్మించిన ఆయన కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో చదువుకున్నారు. అక్కడ ఆయన ఫ్రెడ్ హోయిల్‌తో కలిసి హోయ్ల్-నార్లికర్ గురుత్వాకర్షణ సిద్ధాంతాన్ని అభివృద్ధి చేశారు. ఇది సాంప్రదాయ విశ్వోద్భవ నమూనాలను సవాలు చేసింది. తన శాస్త్రీయ రచనలతో పాటు నార్లికర్ పలు సంక్లిష్టమైన శాస్త్రీయ భావనలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు పుస్తకాలు, వ్యాసాలు రాశారు. ఆయన మరాఠీలో సైన్స్ ఫిక్షన్ కూడా రాశారు. నార్లికర్ రచనలు కొత్త తరాల పరిశోధకులకు స్ఫూర్తినిస్తున్నాయి. ఖగోళ భౌతిక శాస్త్ర రంగాల్లో నార్లికర్ చేసిన కృషిగా గాను ఆయన పద్మభూషణ్ (1965), పద్మవిభూషణ్ (2004), మహారాష్ట్ర భూషణ్ (2010) తదితర ప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్నారు. 1980ల చివరలో ఆయన ప్రముఖ టీవీ షో 'కాస్మోస్: ఎ పర్సనల్ వాయేజ్'లో కనిపించారు. ఇది ఖగోళ భౌతిక శాస్త్రంలో ప్రపంచ వ్యాప్తంగా ఆయనకున్న గుర్తింపును మరోమారు గుర్తు చేసింది.

# వక్ఫ్ చట్టంపై సుప్రీం విచారణలో కీలక వ్యాఖ్యలు – పార్లమెంటు చట్టాల్లో కోర్టుల జోక్యం తప్పదు: సీజేఐ

(ఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు)







వక్ఫ్ సవరణ చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై సీజేఐ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసితో కూడిన ధర్మాసనం మంగళవారంనాడు విచారణ జరిపింది. ఈ సందర్భంగా సీజేఐ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటు ఆమోదించిన చట్టం రాజ్యాంగబద్ధమేననే భావన ఉందని, స్పష్టమైన సందర్భం వెల్లడి కానప్పుడు కోర్టులు జోక్యం చేసుకోకూడదని అన్నారు. మరీ ముఖ్యంగా ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కోర్టులు జోక్యం చేసుకోరాదన్నారు. అంతకన్నా తాము చెప్పవలసిన అవసరం లేదని చెప్పారు. వక్ఫ్‌ను స్వాధీనం చేసుకోవడం ఈ చట్టం ఉద్దేశమని పిటిషనర్ల తరఫు లాయర్ కపిల్ సిబాల్ అన్నప్పుడు సీజేఐ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. వక్ఫ్ చట్టంపై గత విచారణ సందర్భంగా, మూడు అంశాలపై మధ్యంతర ఆదేశాలు జారీ చేయడానికి వాదనలు వింటామని ధర్మాసనం పేర్కొంది. వాటిలో వక్ఫ్ బై యూజర్, వక్ఫ్ కౌన్సిల్, స్టేట్ వక్ఫ్ బోర్డులకు ముస్లిమేతరుల నామినేషన్, వక్ఫ్ కింద ప్రభుత్వ భూముల గుర్తింపు వంటివి ఉన్నాయి. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరులను నియమించమని, ఈ మూడు అంశాలపై వెంటనే ఎలాంటి చర్యలు తీసుకోమని సుప్రీంకోర్టుకు గత విచారణలో కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. కాగా, మంగళవారంనాడు విచార సందర్భంగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ, వక్ఫ్ చట్టం చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడానికి విచారణను మూడు అంశాలకే పరిమితం చేయాలని కోరారు. కోర్టు గుర్తించిన మూడు అంశాలకు తాము సమాధానం దాఖలు చేశామన్నారు. అయితే ఇప్పుడు పిటిషనర్ల లిఖిత పూర్వక సమాధానాలు ఇతర అంశాలను ప్రస్తావించాయని, విచారణను ఈ మూడు అంశాలకే పరిమితం చేయాలని కోరారు.

ఇందుకు పిటిషనర్ల తరఫు హాజరైన సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ మను సింఘ్వి అభ్యంతరం తెలిపారు. ఈ కేసును విచారించి, మధ్యంతర ఉపశమనం ఎక్కడ ఇవ్వచ్చో పరిశీలిస్తామని గత సీజేఐ (సంజీవ్ ఖాన్నా) చెప్పారని, అందువల్ల కేవలం మూడు అంశాలకే తాము పరిమితమవుతామని చెప్పలేమని అన్నారు. వక్ఫ్ భూములను లాక్కోవడానికే చట్టం తెచ్చారని సిబాల్ వాదించారు. ఎలాంటి ప్రక్రియ లేకుండా వక్ఫ్ ఆస్తులను లాక్కోవడమే చట్టం ఉద్దేశమన్నారు. వక్ఫ్‌ను క్రియేట్ చేయాలంటూ ఒక వ్యక్తి కనీసం ఐదేళ్లు ఇస్లాంలో ఉండాలనే షరతును సిబాల్ ప్రస్తావించారు. ''నేను మరణశయ్యపై ఉండి వక్ఫ్ ఏర్పాటు చేయాలనుకుంటుంటే ముస్లింగా ఉన్నట్టు ప్రూవ్ చేసుకోవాలి. ఇది రాజ్యాంగ విరుద్ధం'' అని అన్నారు. ఇది ఖచ్చితంగా వక్ఫ్ ఆస్తులను స్వాధీనం చేసుకునే చట్టమేనని వాదించారు. సీజేఐ ఇందుకు స్పందిస్తూ, పార్లమెంటులో ఆమోదించిన చట్టానికి రాజ్యాంగబద్ధత ఉంటుందని, స్పష్టమైన సందర్భం వెల్లడికానప్పుడు కోర్టులు జోక్యం చేసుకోలేవని అన్నారు. ముఖ్యంగా ప్రస్తుత పరిస్థితిలో ఇంతకంటే తాము ఏమీ చెప్పాలనుకోవడం లేదని స్పష్టం చేశారు.

# భారత్ తలచుకుంటే పాకిస్తాన్ మొత్తంపై దాడి చేసే శక్తి ఉంది: ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ డీజీ

(ఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు)



ఆపరేషన్ సింధూర్ ద్వారా ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసిన తర్వాత పాకిస్తాన్ భారత్ పై ప్రతి దాడికి ప్రయత్నం చేసింది. అయితే పాకిస్తాన్ భారత్ పై చేసిన దుస్సాహసాన్ని భారత భద్రత దళాలు సమర్థవంతంగా తిప్పికొట్టాయి. డ్రోన్ లు, క్షిపణులను కూల్చేయడంతో పాటు వారికి కీలక సైనిక స్థావరాలను ధ్వంసం చేశాయి.

ఈ క్రమంలో తాజాగా భారతదేశం తలుచుకుంటే పాకిస్తాన్ మొత్తం పైన దాడి చేసే సామర్థ్యం ఉందని ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ డీజీ లెఫ్టినెంట్ జనరల్ సుమేర్ ఇవాన్ డి కున్యా పేర్కొన్నారు. అదే గనుక జరిగితే పాకిస్తాన్ ఏదైనా కలుగులో దాక్కోవాల్సిందే అని ఆయన ఎద్దేవా చేశారు. ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పాకిస్తాన్ పైన తీవ్ర విమర్శలు గుప్పించారు.

పాకిస్తాన్ మొత్తం తమ నిఘా పరిధిలోని ఉందని ఒకవేళ పాకిస్తాన్ తమ సైనిక ప్రధాన కార్యాలయాన్ని రావల్పిండి నుండి ఖైబర్ పఖ్తున్ఖ్వా లాంటి ప్రాంతాలకు తరలించిన వారు దాక్కోడానికి చాలా లోతైన గొయ్యి తవ్వుకోవాల్సిందేనని ఆయన అన్నారు. పాకిస్తాన్లో ఏ మూలనైనా ఎంత లోతు కైనా వెళ్లి లక్ష్యాలను ఛేదించగల సత్తా, అందుకు కావలసిన ఆయుధ సంపత్తి భారతదేశానికి ఉన్నాయని ఆయన అన్నారు. పాకిస్తాన్లోని ప్రతి ప్రదేశం మన రేంజ్ లోనే ఉందని పేర్కొన్న ఆయన మన సరిహద్దుల నుంచి దేశంలోని అన్ని ప్రాంతాల పైన దాడి చేయగలమని పేర్కొన్నారు.


ఆపరేషన్ సింధూర్ గురించి కీలక విషయాలు తెలిపిన ఆయన భారత బలగాలు ఆపరేషన్ సింధూర్ సమయంలో పాకిస్థాన్లోని కీలక వైమానిక స్థావరాల పై అత్యంత కచ్చితత్వంతో దాడులు చేశాయని పేర్కొన్నారు. ముఖ్యంగా విలువైన టార్గెట్లను నాశనం చేయడానికి లోయిటరింగ్ మ్యూనిషన్స్ ను వాడినట్లు పేర్కొన్నారు.

మన దేశీయ పరిజ్ఞానంతో తయారైన డ్రోన్లను, గైడెడ్ మ్యూనిషన్ లను ఈ ఆపరేషన్లో వినియోగించారని అవి కీలక పాత్ర పోషించినట్టు గా ఆయన తెలిపారు . మన దేశ సార్వభౌమత్వాన్ని రక్షించడమే సైన్యంగా కర్తవ్యమని పేర్కొన్న ఆయన సరిహద్దులలో చొరబాట్లను అడ్డుకోవడంతో పాటు ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చూడటమే తమ ప్రథమ కర్తవ్యం అని చెప్పారు.

ఈరోజు ఆపరేషన్ సింధూర్ తో సాధించిన విజయంతో సైనికులు మాత్రమే కాదు, సైనిక కుటుంబాలు చివరికి భారత దేశ ప్రజలందరూ గర్వపడ్డారు. ఇదే ఈ ఆపరేషన్ నుంచి మనం నేర్చుకోవాల్సిన అటువంటి ముఖ్యమైన విషయమని ఆయన అభిప్రాయపడ్డారు .శిశుపాల సిద్ధాంతం తరహాలో ఒక పరిమితి వరకు ఓపిక పట్టి, శత్రువు రెచ్చగొట్టే చర్యలు హద్దు దాటితే నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటారని ఈ ఆపరేషన్ సిందూర్ తెలియజేసిందని పేర్కొన్నారు. ఉగ్రవాదంపై కఠినంగా వ్యవహరించడానికి భారత్ సిద్ధంగా ఉందని ఆయన వెల్లడించారు.

# బెంగళూరులో భారీ వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తం







(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు)

కర్ణాటక రాష్ట్రం వర్షాలతో తడిసి ముద్దయింది. ప్రధానంగా బెంగుళూరు నగరం పరిస్థితి అయితే మరీ దారుణంగా ఉందట. నగరంలోని ఏ ప్రాంతం చూసినా, జలమయం. అందుకే అక్కడి ఉద్యోగులకు కంపెనీలు ఓ కీలక సూచన చేశాయి. అయితే హైదరాబాద్ నగరానికి కూడా వర్షం పొంచి ఉంది. మరీ అదే పరిస్థితి ఇక్కడ కూడా తప్పదా అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. అసలు ఇప్పుడు బెంగుళూరు పరిస్థితి ఎలా ఉందంటే? బెంగళూరులో మంగళవారం తెల్లవారుజామున ప్రారంభమైన భారీ వర్షాలు నగరవాసులపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఉరుములతో కూడిన ఈ వర్షాలు కొన్ని ప్రాంతాల్లో సాధారణ జీవనాన్ని స్తంభింపజేశాయి. ఇప్పటికే వాతావరణ శాఖ నగరానికి రెండు రోజుల ఆరెంజ్ అలర్ట్, రాష్ట్రానికి రెడ్ అలర్ట్ జారీ చేసింది. మే 21 నుండి 26 వరకూ భారీ వర్షాలు కురిసే అవకాశముందని అధికారులు హెచ్చరించారు. వర్షాలు పడుతున్నది కేవలం ఒకరోజు కాదు. గత రెండు వారాలుగా కురుస్తున్న మోస్తారు నుండి తీవ్రమైన వర్షాల కారణంగా ఇప్పటికే 23 జిల్లాల్లో సాధారణం కంటే 60 శాతం అధిక వర్షపాతం నమోదైంది. బెంగళూరు అర్బన్ జిల్లాలో మాత్రమే మే 1 నుండి 20 మధ్య 278 మి.మీ వర్షపాతం నమోదైంది, ఇది సాధారణం కంటే 157 శాతం ఎక్కువ. బెంగళూరులో మంగళవారం ఉదయం 8.30 గంటలకు ముగిసిన 24 గంటల్లో 37 మి.మీ వర్షం కురిసింది. ఇందులో రాజరాజేశ్వరి నగర్ (150 మి.మీ), కెంగేరి (144 మి.మీ), విద్యాపీఠ (128 మి.మీ), నాయందహళ్లి (123 మి.మీ) వంటి ప్రాంతాలు తడిసి ముద్దయ్యాయి.

వర్షాల కారణంగా బెంగళూరులో ట్రాఫిక్ పరిస్థితి పూర్తిగా అతలాకుతలమైంది. ముఖ్యంగా హోసూర్ రోడ్, సిల్క్ బోర్డ్, కస్తూరి నగర్, హూడి, బన్నెఘట్ట మెయిన్ రోడ్, గౌరగుంటెపాల్య వంటి ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్‌లు తీవ్రంగా ఉన్నాయి. ఎలివేటెడ్ ఎక్స్‌ప్రెస్ వే లో నీరు నిలవడం వల్ల హోసూర్ రోడ్‌ను కొంతసేపు మూసివేశారు. ఆ తరువాత ఉదయం 10:45 గంటలకు తిరిగి ప్రారంభించారు. ఎలక్ట్రానిక్ సిటీలో పనిచేసే ఉద్యోగులు 7 కి.మీ ప్రయాణానికి 2 గంటల సమయం పట్టిందట. ఇదే విషయాన్ని ఒకరు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

బెంగళూరులోని ఐటీ కారిడార్ అయిన ఔటర్ రింగ్ రోడ్ వెంబడి ఉన్న కంపెనీలు ఇన్ఫోసిస్, టిసిఎస్, విప్రో తదితర సంస్థలు తమ ఉద్యోగులకు ఇంటి నుండే పని చేయాలని సూచించాయి. మరికొన్ని కంపెనీలు వర్ష ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని వర్క్ ఫ్రం హోమ్‌ను తప్పనిసరి చేశాయి.

వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లోని అపార్ట్‌మెంట్లు, గదులు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. బీటీఎమ్ లేఅవుట్ ప్రాంతంలో ఓ అపార్ట్‌మెంట్ కాంపౌండ్ గోడ కూలి 35 ఏళ్ల మహిళ మృతి చెందింది. అదే అపార్ట్‌మెంట్‌లో విద్యుత్ షాక్‌తో 12 ఏళ్ల బాలుడు తీవ్ర గాయాలపాలయ్యాడు.

కర్ణాటక ప్రకృతి విపత్తు పర్యవేక్షణ కేంద్రం మే 21 నుండి 26 వరకు రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని ముందే ప్రకటించింది. అధికారుల పరంగా అప్రమత్తత ఉన్నా, తక్షణ సమస్యల పరిష్కారంలో అంతగా అధికారులు శ్రద్ధ తీసుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

రవాణా సేవలపై ఆధారపడే వారు ముందుగా ట్రాఫిక్ వివరాలు తెలుసుకొని ప్రయాణించాలి. లోతట్టు ప్రాంతాల నివాసితులు భద్రతా జాగ్రత్తలు పాటించాలి. అత్యవసర సర్వీసులు పొందడానికి బీబీఎంపీ హెల్ప్‌లైన్‌ను వినియోగించాలి. ఇది ఇలా ఉంటే తెలంగాణ రాష్ట్రానికి భారీ వర్షం ముప్పు ఉందని ఇప్పటికే ఐఎండి ప్రకటించింది. బెంగుళూరు లాంటి నగరంలో వర్షం దెబ్బకు ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇస్తే, హైదరాబాద్ నగరంలో రానున్న రెండు రోజుల్లో అదే పరిస్థితి తలెత్తే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంటున్నారు.




# పెళ్లి విందు నుంచి తిరిగి వస్తూ ఘోర రోడ్డు ప్రమాదం

(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు)

పెళ్లి కుమార్తె ఇంట్లో రాత్రి భోజనం (విందు) చేసి, తిరిగి ఇంటికి వస్తున్న వరుడి బంధువులు వెళ్తున్న ట్రావెల్స్ బస్సు ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా, ఆరుగురి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వికారాబాద్ జిల్లా పరిగి మండలం రంగాపూర్ సమీపంలోని నేషనల్ హైవే 163పై జరిగిన ప్రమాదంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. దాదాపు రెండు గంటల పాటు ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం, రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం చందనవెల్లి గ్రామానికి చెందిన వ్యక్తికి రెండు రోజుల క్రితం వివాహం జరిగింది. ఈ క్రమంలో అబ్బాయి తరఫు వాళ్లు అమ్మాయి ఇంటికి రాత్రి భోజనానికి (విందు కోసం) పరిగి వెళ్లారు. అక్కడ విందు ముగించుకొని అర్ధరాత్రి సమయం 1.30 గంటలకు తిరిగి వారి గ్రామానికి ట్రావెల్స్ బస్సులో బయలుదేరారు. ఈ క్రమంలో వికారాబాద్ జిల్లా పరిగి మండలం రంగాపూర్ సమీపంలోని నేషనల్ హైవే 163పై ఆగి ఉన్న లారీని ట్రావెల్స్ బస్సు ఢీ కొట్టింది. ఆ సమయంలో బస్సులో సుమారు 50 మంది ప్రయాణిస్తున్నారు. ప్రమాద తీవ్రతకు బస్సులో ఇరుక్కుని ఇద్దరు మహిళలు, ఇద్దరు పురుషులు మరణించగా, ఆరుగురి పరిస్థితి విషమంగా ఉంది. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. బస్సులో ఇరుక్కుపోయిన మృతదేహాలను జేసీబీ సహాయంతో అతి కష్టం మీద బయటకు తీశారు. క్షతగాత్రులను 108 సహాయంతో పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.


మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మార్చురీలో ఉంచారు. ప్రమాదం సంభవించిన తర్వాత లారీ డ్రైవర్ పరారయ్యాడు. పెళ్లి బృందం మొత్తం రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం చందనవెల్లి గ్రామానికి చెందిన వారుగా పోలీసులు గుర్తించారు. మృతుల వివరాలు బాలమ్మ(60), హేమలత(30), మల్లేష్(26), సందీప్(28)లుగా పోలీసులు వెల్లడించారు. నేషనల్ హైవేపై రోడ్డు ప్రమాదం జరగడంతో ఇరువైపులా హైదరాబాద్ నుంచి బీజాపూర్ వైపు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించింది. సుమారు రెండు గంటల పాటు వాహనాలు నిలిచిపోయాయి.

# కేసీఆర్ సహా మాజీ మంత్రులకు విచారణ నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)







ఈ నేపథ్యంలో సహజ న్యాయ సూత్రాల మేరకు ఈ ముగ్గురి వాదనలు సైతం వినాలని జస్టిస్ ఘోష్ నిర్ణయించినట్లు సమాచారం. కాళేశ్వరం నిర్మాణం సమయంలో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్‌తో పాటు అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి టి.హరీశ్‌రావు, అప్పటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్‌లను ప్రశ్నించి మరింత సమాచారం జోడిస్తే సమగ్ర నివేదిక ఇచ్చినట్లు అవుతుందని భావించిన కమిషన్ వారికి నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 సెక్షన్ 311ను అనుసరించి నోటీసులు జారీ చేసినట్లు చెబుతున్నారు. పినాకి చంద్ర ఘోష్ కమిషన్ ఇదివరకే పలువురు ఇంజనీర్లు, నిర్మాణదారులు, అప్పట్లో నీటిపారుదల శాఖ, ఆర్థిక శాఖల ముఖ్య కార్యదర్శులు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులుగా పని చేసిన ఐఏఎస్ అధికారులను విచారించిన సంగతి విదితమే.

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మూడు బరాజ్‌ల నిర్మాణ పనులు 2016లో ప్రారంభించగా 2019 మేలో పూర్తయ్యాయి. అయితే 2023 సెపెటెంబర్‌లో మేడిగడ్డ బరాజ్‌లోని ఒక బ్లాక్ పిల్లర్లు కుంగిపోయాయి. దీనిపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇప్పటికే నివేదిక ఇచ్చింది. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో మొదటి దఫాలో హరీశ్‌రావు నీటిపారుదల శాఖ మంత్రిగా, ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రిగా పనిచేశారు. రెండో దఫాలో కేసీఆర్ సీఎంగా, నీటిపారుదల శాఖ మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వర్తించగా.. హరీశ్‌రావు ఆర్థిక మంత్రిగా కొనసాగారు. ప్రాజెక్టు డిజైన్లు, నిర్మాణం తదితర అంశాల్లో వీరి నిర్ణయాలు కీలకంగా ఉన్నాయనే ఉద్దేశంతో, వారిని విచారించి వాదనలు రికార్డు చేయాలని కమిషన్ భావిస్తున్నట్టు సమాచారం. నోటీసుల ప్రకారం వారంతా వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాల్సి ఉండగా, ఒకవేళ వారు కోరితే వర్చువల్‌గా కూడా విచారణ కొనసాగించే అవకాశాలు ఉన్నట్టు కమిషన్ వర్గాల ద్వారా తెలుస్తోంది. పీసీ ఘోష్ కమిషన్ నోటీసుల నేపథ్యంలో మాజీ మంత్రి హరీశ్‌రావు ఎర్రవల్లి ఫాంహౌస్‌లో మాజీ సీఎం కేసీఆర్‌తో భేటీ అయ్యారు. నోటీసులు, తదుపరి పరిణామాలు, ఇతర అంశాలపై చర్చించినట్లు సమాచారం. ఈ సమావేశం దాదాపు 20 నిమిషాల పాటు కొనసాగగా.. కేసీఆర్, హరీశ్‌రావు విచారణకు హాజరవుతారా? లేదా సమయం కోరతారా అన్న అంశంలో స్పష్టత రాలేదు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు పటిష్ట కార్యాచరణ..

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



హెచ్.ఐ.వి. ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో హెచ్.ఐ.వి. ఎయిడ్స్ నియంత్రణ, తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులతో సమీక్షించారు.

హెచ్.ఐ.వి. ఎయిడ్స్ నియంత్రణ పద్ధతుల పై అవగాహన కల్పన, హై రిస్క్ ఏరియాలో తీసుకుంటున్న చర్యలు, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో హెచ్.ఐ.వి. ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు ఎంత మంది సిబ్బంది ఉన్నారు, ఎన్ని స్వచ్ఛంద సంస్థలు ఉన్నాయి, ఎయిడ్స్ నియంత్రణ, అవగాహన కార్యక్రమాల నిర్వహణపై వాటి పని తీరు, వివరాలను పర్యవేక్షించేందుకు వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు.

ముందుగా జిల్లాలో ఎయిడ్స్ హెచ్.ఐ.వి. వ్యాధి పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని, హై రిస్క్ ఉన్న వర్గాలలో పెళ్లికి ముందు తప్పనిసరిగా పరీక్షలు చేసుకునేలా చూడాలని అన్నారు. తల్లికి ఎయిడ్స్ వ్యాధి ఉన్నట్లు ముందుగానే తెలిస్తే బిడ్డకు వ్యాపించకుండా నిరోధించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో ప్రదర్శించేలా చిన్న చిన్న వీడియోలు, ఫోన్ మెసేజ్ తయారు చేయాలని అన్నారు. ప్రతి నెలా ఇటువంటి ఫోన్ మెసేజ్ వీడియోలను గ్రామ వాట్సప్ గ్రూపులలో ప్రచారం చేయాలని కలెక్టర్ తెలిపారు. సరైన చికిత్స తీసుకొనే విధంగా, వచ్చిన వ్యాధి ఇతరులకు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. నమోద వుతున్న కేసుల నియంత్రణకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

హెచ్ఐవి ఎయిడ్స్ హెల్ప్ లైన్ 1097 పట్ల ప్రాచుర్యం కల్పించాలని ఆసుపత్రిలో రిసెప్షన్, మందుల షాపు, క్యాంటీన్ వంటి వివిధ ప్రదేశాలలో పాంప్లెట్ లను ఉంచాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలకు నిర్వహించే ఆరోగ్య సమావేశాల్లో ఎయిడ్స్ నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని అన్నారు. ఎయిడ్స్ వ్యాప్తి నియంత్రణకు విస్తృత ప్రచారంతో, ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఎయిడ్స్ వ్యాధి నిర్ధారణ తర్వాత బాధితులతో కాంటాక్ట్ ఉన్న వ్యక్తులకు కూడా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు అవసరమైన మందులు రెగ్యులర్ గా అందించి వాడే విధంగా చూడాలన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు రెగ్యులర్ గా మందులు తీసుకోవాలని, వారిని ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేయాలని అన్నారు. ఎయిడ్స్ వ్యాధి గ్రస్తుల మందులను సబ్ సెంటర్ల వద్ద అందుబాటులో పెట్టాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, అడిషనల్ డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. పి. వెంకట రమణ, ఏ.ఆర్.టి. సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా. పి. మోహన్ రావు, డేటా మేనేజర్ పి. శ్రీకాంత్, ఏ.పి.పి.ఏ., సి.ఎస్.సి. సి.ఎల్.హెచ్. లు, కౌన్సిలర్ లు, సంబంధిత వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్ ఫామ్ తోటల సాగుతో రైతులకు భవిష్యత్తు

**◆ హనుమకొండ డివిజన్ హార్టికల్చర్ అధికారి సుష్మిత.**

**హసన్ పర్తి,తెలంగాణ ముచ్చట్లు.**

ఆయిల్ ఫామ్ తోటల సాగుతోనే రైతులకు మంచి భవిష్యత్తు ఉంటుందని హనుమకొండ డివిజన్ హార్టికల్చర్ అధికారి సుష్మిత అన్నారు. హసన్ పర్తి మండలం పెంబర్తి రెవెన్యూ శివారు గుంటూరు పల్లిలో ఉద్యాన శాఖ,కేఎన్ బయోసైన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో రైతు వర్ధం రవీందర్ రెడ్డి ఆయిల్ ఫామ్ క్షేత్రంలో రైతులకు మంగళవారం రోజున అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా హార్టికల్చర్ అధికారి సుస్మిత మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భవిష్యత్తులో ఆయిల్ ఫామ్ 100 శాతం భరోసా కల్పిస్తుందన్నారు.ఎరువులు, నీటి యజమాన్య పద్ధతులు,డ్రిప్ ద్వారా ఎరువులు పంపే విధానాన్ని వేసవిలో ఆయిల్ ఫామ్ సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఆయిల్ ఫామ్ సాగు చట్టబద్ధతతో కూడుకున్నదని రైతులు సందేహ పడాల్సిన అవసరం లేదని మంచి యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడి కి కృషి చేయాలని అన్నారు. 20252026 సంవత్సరం కొత్తగా విస్తరణ పెంచేందుకు రైతులు ముందుకు రావాలని సాగు చేసే రైతులకు ఆయిల్ ఫామ్ టన్నుకు 21 వేల రూపాయలు ఉందని భీమ్దేరుపల్లి మండలం కొత్తపల్లి,ఎల్కతుర్తి మండలం బాబుపేటలో ఆయిల్ ఫామ్ పంటను కొనుగోలు చేసేందుకు కేఎన్ బయో ప్రైవేట్ కంపెనీ వారు ప్రత్యేకంగా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కేఎన్ బయో జిల్లా మేనేజర్ రంజిత్,ఫీల్డ్ ఆఫీసర్ మహిపాల్,రైతులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి.

**◆ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**

**మెదక్ జిల్లా బ్యూరో తెలంగాణ ముచ్చట్లు.**



రోడ్డు భద్రత ప్రమాదాల నివారణపై ఢిల్లీలో ఏర్పాటు చేసిన వీడియో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దేశంలోని అని జిల్లాల కలెక్టర్లకు, ఇంజనీరింగ్ లకు అధికారులకు జరిగిన చర్చ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత పైన ఎంపిక చేయబడిన దేశంలోని వందమంది జిల్లా కలెక్టర్లకు, ఇంజనీరింగ్ అధికారులతో సుదీర్ఘంగా చర్చ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి తీసుకున్న చర్యలను వివరిస్తూ నేషనల్ హైవే పై ఇంకా తీసుకోవలసిన భద్రతాచార్యులపై సూచించడం జరిగిందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణపై జిల్లా కలెక్టర్, ఎస్పి ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో చర్చించిన అంశాలను పరిగణలోకి తీసుకొని ఇంజనీరింగ్ అధికారులు పాటించే విధంగా రాష్ట్ర జాతీయ స్థాయిలో మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేస్తే పెద్ద ఎత్తున ప్రమాదాలు నివారించవచ్చుఅని ప్రతి ఒక్క వాహన దారుడు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ బైక్ పై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించడం కారు డ్రైవింగ్ చేసేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవడం వల్ల ప్రమాదాలు నివారించవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులకు పథకాలు అందించాలని కోరుతూ..

**◆ నారాయణపురం మున్నూరు కాపు సంఘ నాయకులు**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

స్థానిక కాంగ్రెస్ నాయకుల ఒంటెద్దు పోకడలతో పార్టీ కోసం పని చేసిన వారిని పక్కన పెట్టి, పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారికి పథకాలు అందజేస్తున్నారని, పార్టీలో పని చేసిన వారిని, గుర్తించి పథకాలు అందజేయాలని వినతిపత్రంలో మున్నూరు కాపు సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. తల్లాడ మండల పరిధిలోని నారాయణపురం గ్రామస్తులు మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అధ్యక్షులు కాపా సుధాకర్ కు వినతి పత్రం సమర్పించారు, సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ పార్టీలు ఎవరు పనిచేశారు, ఎవరు పార్టీకి ద్రోహం చేశారు. అనేది తనకు తెలుసు నాని పార్టీలో పని చేసిన వారికి న్యాయం చేస్తాను, అని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు, నాయిని నాగేశ్వరరావు, బత్తిని కోటేశ్వరరావు, దేవబత్తిని సీతారాములు, పాశం వాసు, ఎర్రబోలు రమేష్, పవన్, సతీష్ సత్యనారాయణ, పాలగాని నాగేష్, తోట విష్ణు, బత్తిని నరసింహారావు, నాయిని కిరణ్ తదితరులు సంఘ నాయకులు పాల్గొన్నారు.

# వాహన సామర్ధ్య పరీక్షలపై అవగాహన!

**ఫిట్నెస్ లేకుండా బస్సులు నడపవద్దు: శ్రీనివాసరావు**

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

సత్తుపల్లి పట్టణం: వచ్చే నెలలో విద్యా సంస్థలు ప్రారంభం దృశ్య సంబంధిత బస్సులు అన్నిటికీ వాహన సామర్ధ్య పరీక్షలు( ఫిట్నెస్) నిర్వహించాలని విద్యా సంస్థల యాజమాన్యాల వారికి సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జే.ఎన్.శ్రీనివాసరావు మంగళవారం స్థానిక రవాణా కార్యాలయంలో అవగాహన కల్పించారు. స్కూల్ బస్సులకు ఫిట్నెస్ లేకుండా నడిపితే సంబంధిత యాజమాన్యాల వారిపై చర్యలు తీసుకుంటామని, ఆ బస్సులు సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు. స్కూల్ బస్సుల ఫిట్నెస్ నియమ నిబంధనలకు సంబంధించిన కరపత్రాలను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. విద్యా సంస్థల పునః ప్రారంభానికి ముందుగానే వాహన సామర్ధ్య పరీక్షలు పూర్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విద్యా సంస్థల యాజమాన్యాలు, ప్రతినిధులు పాల్గొన్నారు.






# ప్రజా సమస్యలు, అవినీతిపై అఖిలపక్ష ఐక్యవేదిక నిరంతర పోరాటం

**◆ పెద్దమందడి మండల అధ్యక్షుడిగా కృష్ణ యాదవ్ నియామకం**

**◆ అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

ప్రజా సమస్యలు మరియు అవినీతి పై అఖిలపక్ష ఐక్యవేదిక నిరంతరం పోరాటం చేస్తుందని అఖిలపక్ష ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ అన్నారు. ప్రజా సమస్యలపై అఖిలపక్ష ఐక్యవేదిక అంకితభావంతో పని చేస్తుందని వనపర్తి జిల్లా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం అఖిల పక్ష ఐక్యవేదిక కమిటీలో భాగంగా పెద్దమందడి మండల అఖిలపక్ష ఐక్య వేదిక అధ్యక్షుడిగా కృష్ణ యాదవ్ నియమితులయ్యారు.ఆయనకు నియామక పత్రాన్ని అందజేసిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సతీష్ యాదవ్ మాట్లాడుతూ, "ప్రజల సమస్యలను చక్కదిద్దేందుకు, అవినీతిని ఎదుర్కొనడానికి ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. పెద్ద మందడి మండలంలో కృష్ణ యాదవ్ నాయకత్వంలో ఈ దిశగా చురుకైన కార్యక్రమాలు చేపడతాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నూతన మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్,రామస్వామి, సతీష్, శ్రీశైలం, కురుమూర్తి, చెన్నకేశవులు, నాగరాజు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పూజలో పాల్గొన్న మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి



**మెదక్ జిల్లా బ్యూరో తెలంగాణ ముచ్చట్లు.**

రామాయంపేట పట్టణంలో పిఎసిఎస్ చైర్మన్ బాదే.చంద్రం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీరేణుకా ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. భక్తుల పాలిట కొంగుబంగారంగా రేణుకా ఎల్లమ్మ తల్లి నిలిచిందన్నారు. అమ్మవారి దయతో పంటలు బాగా పండాలి, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో అందరూ బాగుండాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రామాయంపేట పిఎసిఎస్ చైర్మన్ బాదే. చంద్రం, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ జితేందర్ గౌడ్, నిజాంపేట్ మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు బాల్రెడ్డి, భాస్కర్ రావు, మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్, మాజీ సర్పంచులు ఉమామహేశ్వర్,రామకృష్ణ, తిరుమల స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ మహేష్, నాయకులు నాయిని మహేష్, వెంకట్ గౌడ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక




# నిబంధనలను పాటిస్తూ విత్తనాలను విక్రయించాలి...

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

జిల్లాలోని రైతులకు నిబంధనలను పాటిస్తూ విత్తనాలను విక్రయించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విత్తనాల విక్రయం, ఈ పాస్ యంత్రాల వినియోగం పై రిటైలర్లతో నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కార్యక్రమంలో సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో విత్తనాల డీలర్లు నిబంధనలు పాటిస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలను అమ్ముతున్నారని, 99 శాతం వరకు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, ఒక్క శాతం కూడా పొరపాట్లు జరగకుండా రాబోయే సీజన్ లో మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు.

జిల్లాలో రాబోయే వానాకాలం సాగుకు అవసరం అయ్యే విత్తనాలు ఏ ప్రాంతంలో ఎంత డిమాండ్ ఉంటుందో అంచనా వేసి దానికి అనుగుణంగా అక్కడ ఆ విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.

జిల్లాలో రైతులంతా ఒకేసారి నాట్లు వేయకుండా, ప్రణాళిక ప్రకారం నాట్లు జరిగేలా చూడాలని, ప్రతి మండలం పరిధిలో ఎప్పుడు నాట్ల ప్రక్రియకు సంబంధించిన షెడ్యూల్ తయారు చేసుకోవాలని, వరియేతర పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు.



రైతులకు విత్తనాలు అమ్మే సమయంలో నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. విత్తనాల బ్యాగ్ పై లేబుల్, నిల్వ చివరి గడుపు తేదీ మొదలగు వివరాలకు స్పష్టంగా తెలియజేసి అమ్మాలని అన్నారు. విత్తనాల అమ్మకం రికార్డ్ వివరాలు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఆకస్మిక తనిఖీలు చేసిన సమయంలో రికార్డులు అప్ డేట్ కాకపోతే చర్యలు తీసుకుంటామని అన్నారు. విత్తనాల అమ్మకం సమయంలో రైతులకు తప్పనిసరిగా తేది, విత్తనం వివరాలతో సహా రశీదు అందించాలని కలెక్టర్ తెలిపారు.

విత్తనాలను లైసెన్స్ ఉన్న డీలర్లు, రిటైలర్లు మాత్రమే విక్రయించాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు తమ క్లస్టర్ పరిధిలో ఎవరైనా అనధికారంగా విత్తనాలు విక్రయిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. క్రాప్ బుకింగ్ సమయంలో ప్రతి రైతు దగ్గర విత్తనాలు ఎక్కడి నుంచి వచ్చాయో వివరాలు సేకరించాలని కలెక్టర్ ఏఈఓ లకు సూచించారు.

జిల్లాలో విత్తనాల షాపుల తనిఖీ షెడ్యూల్ రూపొందించాలని, ఒక చెక్ లిస్ట్ తయారు చేసుకుని, ప్రతి షాపును పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలని కలెక్టర్ తెలిపారు. గత సీజన్ లో జిల్లాలో పత్తి, మిర్చి వంటి పంటలు 300 నుంచి 400 ఎకరాలలో దాదాపు 100 మంది రైతులు నకిలీ విత్తనాల బాధితుల య్యారని, భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

రైతుల పక్షంగానే ప్రభుత్వం జిల్లా యంత్రాంగం పని చేస్తుందని, రైతులకు నష్టం చేకూర్చాలని ఎవరైనా వ్యాపారి భావిస్తే వారి పట్ల జిల్లా కలెక్టర్ పరిధిలో ఉన్న వివిధ చట్టాలను వినియోగించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నకిలీ విత్తనాలు సరఫరా చేస్తే సంబంధిత డీలర్ల నుంచి రైతులకు శాస్త్రీయంగా నష్టపరిహారం అంచనా వేసి చెల్లించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. నకిలీ విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు డీలర్లకు తెలిస్తే వెంటనే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు పాటించే విత్తన డీలర్ల పట్ల అనవసరపు చర్యలు అధికారుల వైపు నుంచి కూడా ఉండవని, అనవసరంగా ఇబ్బందులకు గురిచేసే ప్రక్రియ చేయవద్దని కలెక్టర్ తెలిపారు. మార్కెట్ లో డిమాండ్ లేని విత్తనాల రకాలు సాగు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. గతంలో ఉన్న అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ విస్తరణ అధికారి మిర్చి, వరి, మక్క వివిధ రకాల పంటలలో ఉపయోగించకూడని విత్తనాల రకాలపై తన క్లస్టర్ పరిధిలో ప్రకటన జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వాసవిరాణి, వెంకటేశ్వర రావు, విజయచంద్ర, సరిత, మండల వ్యవసాయ అధికారులు, ఫర్టిలైజర్ రిటైలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 23న జహీరాబాద్‌లో ముఖ్యమంత్రి పర్యటన

## ఏర్పాట్ల గురించి చర్చించిన వైద్యారోగ్య శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్,ఎస్పి నారాయణఖేడ్ ఎమ్మెల్యే

**సంగారెడ్డి జిల్లా బ్యూరో, నారాయణఖేడ్ తెలంగాణ ముచ్చట్లు.**

జహీరాబాద్ నియోజకవర్గానికి ఆర్ఓబి, నిమ్జ్ రోడ్డుతో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా సీఎం పర్యటన సభ స్థలాల గురించి చర్చించిన తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి , నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి చర్చించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ సంగారెడ్డి జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# 24న గిరిప్రసాద్ వర్ధంతి సభ



## హాజరుకానున్న నారాయణ, కూనంనేని

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

సిపిఐ జాతీయ ఉప ప్రధాన కార్యదర్శి, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నల్లమల గిరిప్రసాద్ 29వ వర్ధంతి సందర్భంగా ఈనెల 24న స్థానిక రిక్కాబజార్ హైస్కూల్ గ్రౌండ్స్లో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ నేడొక ప్రకటనలో తెలిపారు. శాసన సభ్యునిగా, రాజ్యసభ సభ్యునిగా పేదల అభ్యున్నతి కోసం గిరిప్రసాద్ కృషి చేశారని సాయుధ పోరాటంలో తుపాకీ గుండుకు సైతం ఎదురు నిలిచి పోరాడిన మహోన్నతుడు గిరిప్రసాద్ ఆశయాలను, పోరాట స్ఫూర్తిని నేటి తరానికి అందించేందుకు ఈ సభ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభమయ్యే బహిరంగ సభలో సిపిఐ జాతీయ కార్యదర్శి డా కె. నారాయణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా తదితరులు హాజరుకానున్నారని సురేష్ తెలిపారు.



# శ్రేష్ట హాస్పిటల్ లో ఘనంగా ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు;**

జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఖమ్మం శ్రేష్ఠ హాస్పిటల్ లో డాక్టర్ సునీల్ కిలారి ఎండి జనరల్ మెడిసిన్ చేతుల మీదుగా కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ కిలార సునీల్ మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎన్టీఆర్ అభిమానులు అందరికి ఏ ఆపద వచ్చిన జిల్లా ఎన్టీఆర్ సేవ సమితి ప్రెసిడెంట్ నున్న నాగేశ్వరావు సిఫార్సుతో ఉచిత వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశం పాల్గొన్న అభిమానులందరు డాక్టర్ సునీల్ కి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెసిడెంట్ నున్న నాగేశ్వరరావు, మరియు చెవుల ఉపేందర్, అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ జాతర ఉత్సవాలలో పాల్గొన్న మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి

**మెదక్ జిల్లా బ్యూరో తెలంగాణ ముచ్చట్లు.**

మెదక్ మండల పరిధిలోని మక్తభూపతిపూర్ గ్రామంలో మంగళవారం నల్ల పోచమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బండ్ల ఊరేగింపు కార్యక్రమంలో మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం నల్ల పోచమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామం మాజీ సర్పంచ్ గట్టయ్య గ్రామ పెద్దలు మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి గారిని మెమొంటో ను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు సత్య గౌడ్,మాజీ సర్పంచ్ గట్టయ్య, నాయకులు కిష్టయ్య, గొల్ల. రాములు, అశోక్, ఇక్బాల్, వెంకటేశం, పెద్ద గంగయ్య, మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ ఎంబిపూర్ మహేష్, మరియు మోహన్, లింగ రెడ్డి, కిష్టా గౌడ్ ఆర్కే శ్రీనివాస్, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# ఆలయానికి భక్తుడు విరాళం

**పాలకుర్తి , తెలంగాణ ముచ్చట్లు :**

పాలకుర్తి మండల కేంద్రంలోని స్వయంభువు శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి భక్తుడు రూ 1,11,000 విరాళం అందజేసినట్లు ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు తెలిపారు. ఖమ్మం జిల్లా కేంద్రానికి చెందిన తన్నీరు శ్రీనివాసరావుపద్మ దంపతులు ఆలయానికి మొక్కుగా విరాళం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ విజయానికి జాతీయ గౌరవ యాత్ర

- ఒక్క జెండా కింద ఒక్కటై ముందుకు పోదాం
- భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల సహ ఇంచార్జ్ డా. పొంగులేటి సుధాకర్ రెడ్డి .

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

"జాతీయ పతాకం కింద మనమందరం ఒక్కటే... భావోద్వేగాలకు కాదు, దేశ భద్రతకు మద్దతుగా నిలబడే సమయం ఇది" అని భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల సహ ఇంచార్జ్ డా. పొంగులేటి సుధాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా ప్రజలకు ప్రత్యేక సందేశమిస్తూ, దేశవ్యాప్తంగా జరుగుతున్న తిరంగా ర్యాలీల పట్ల తన స్పందన తెలియజేశారు.

ఆపరేషన్ సింధూరి విజయోత్సవాల నేపథ్యంలో, దేశం నలుమూలలలో నిర్వహిస్తున్న తిరంగా యాత్రలు దేశభక్తికి నిదర్శనంగా నిలుస్తున్నాయని ఆయన కొనియాడారు. "ఇవీ కేవలం ఊరేగింపులు కాదు... మన దేశ గౌరవానికి జాతీయ పతాకానికి మనం అంకితమయ్యే తర్పణ యాత్రలు," అని విశ్లేషించారు.

దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన సైనికుల గౌరవార్థంగా నిర్వహిస్తున్న ఈ యాత్రలు, ప్రజల్లో చైతన్యం కలిగించాల్సిన అవసరం ఉన్నదని ఆయన వివరించారు. "తిరంగా కింద మనకు మత భేదం లేదు. భాషా పరమైన విచ్ఛిన్నత లేదు. ఒక్కటిగా మలచిన త్రివర్ణ పతాకం మనందరికీ సమానమే. అలాంటి పతాకాన్ని చాటే యాత్రలు మనసులను కలిపే వేదికలుగా మారాలి" అని పేర్కొన్నారు.

ఖమ్మంలో నిర్వహించిన తిరంగా ర్యాలీలో కొన్ని చిన్నపాటి సంఘటనలు చోటుచేసుకున్న నేపథ్యంలో, వాటిని పెద్దదిగా చూస్తూ రాజకీయం చేయడం బాధాకరమని ఆయన విమర్శించారు. "ఇలాంటి కార్యక్రమాల్లో కొన్ని చిదురు సంఘటనలు సహజం. వాటిని బాధ్యతగా పరిశీలించాలి. తప్పులను సరిదిద్దుకోవాలి. దేశం కోసం పని చేయడం అంటే పతాకాన్ని చేతబట్టి అరచడం కాదు. అదే సమయంలో చట్టాలను గౌరవించకపోవడం క్షమించదగినది కాదని పొంగులేటి స్పష్టం చేశారు. "చట్టాలు మనకు రక్ష. అవి భద్రతకు ఆధారం. శాంతిని భంగపరిచే ఎటువంటి చర్యలకైనా కఠిన చర్యలు తప్పవు. కానీ ప్రజలుగా మన బాధ్యత... ఉద్వేగాలకు లోనుకాకుండా, శాంతిని పరిరక్షించడమే," అని వివరించారు.



"మన ఖమ్మం జిల్లా శాంతికి మార్గదర్శకంగా నిలవాలి. ఒక జిల్లాలోని ప్రజలు సామరస్యంగా పాల్గొంటే అది రాష్ట్రానికి ఉదాహరణ అవుతుంది. మన ప్రవర్తనతో ఒక శాంతియుత ఉద్యమానికి బీజం వేయవచ్చు" అని పేర్కొన్నారు.



# హత్నూర నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన శ్రీధర్ రెడ్డి

మెదక్ జిల్లా బ్యూరో,
హత్నూర తెలంగాణ ముచ్చట్లు.

హత్నూర ఎస్సైగా శ్రీధర్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్సైగా పనిచేసిన సుభాష్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్ బదిలీ అయ్యారు. వికారాబాద్ జిల్లా పెద్దముల్ ఎస్సై శ్రీధర్ రెడ్డి బదిలీపై ఇక్కడికి వచ్చారు. నూతనంగా బాధ్యత చేపట్టిన ఎస్ఐ మాట్లాడుతూ మండలం ప్రజా ప్రతినిధులు శాంతి భద్రతలకు ఆటంకం కలగకుండా సహకరించాలని ఎస్ఐ అన్నారు. అలాగే మండల ప్రజలు ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఉన్న పోలీస్ 100 నెంబర్ కు సమాచారాన్ని అందించాలన్నారు. లేదా నేరుగా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. ప్రజల భద్రత ముఖ్యమన్నారు. హత్నూర మండల వ్యాప్తంగా గ్రామాల్లో ఎవరైనా అనుమానితులు కనిపిస్తే పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని ఎస్సై సూచించారు.

# సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:

డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు చింతకాని మండలం నేరడ గ్రామానికి చెందిన కనకపుడి యశోద కు సీఎం సహాయ నిధి నుంచి 14,500 వేల రూపాయల మంజూరైన చెక్కు మంగళవారం గ్రామ మాజీ ఉప సర్పంచ్ దూసరి గోపాలరావు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంకెన నాగేశ్వరరావు ఆమెకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పెరిక నాగేష్ షేక్ నాగుల్ మీరా మంకెన శ్రీను గుండెపోగు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు




# సీనియర్ జర్నలిస్టు బండి కుమార్‌కు డాక్టరేట్



ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:

ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ బండి కుమార్ డాక్టరేట్ కు ఎంపిక య్యారు. తమిళనాడు రాష్ట్రానికి చెందిన "ఇంటర్నేషనల్ ఫీస్ యూనివర్సిటీ" వారు ఈ అవార్డుకు ఎంపిక చేశారు. బండి కుమార్ గత 12 సంవత్సరాలుగా వివిధ ఛానెల్స్, పత్రికల్లో, వివిధ హెూదాల్లో జర్నలిస్ట్ గా పనిచేస్తున్నారు. అనేక అంశాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, అదేవిధంగా ప్రజా సమస్యలను వెలికి తీస్తూ ప్రభుత్వాల ద్వారా వాటిని పరిష్కరించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారు. ఈవిధంగా సమాజానికి సేవచేస్తూ, సీనియర్ జర్నలిస్ట్ గా పనిచేస్తున్నందుకు అతని సేవలను గుర్తించి దక్షిణ భారతదేశం తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూర్ ఊటీలో ఈ నెల 31 న ఆయనకు డాక్టరేట్ ప్రధానం చేస్తున్నారు.


INTERNATIONAL PEACE UNIVERSITY
Landhus Straße -31, 70190, Stuttgart, Germany
Accredited By, GLOBAL ACCREDITATION COUNCIL, GERMANY
www.internationalpeaceuniversity.net | interpeaceuniversity@gmail.com
Germany | Saudi Arabia | Italy | Ireland | Norway | Netherlands
Denmark | Finland | England | France | Switzerland
IPU

Approved by Senate
Date :18.05.2025

MEMORANDUM
To : Mr/Ms/ Mrs. BANDI KUMAR
Proposed Doctorate : DOCTOR OF JOURNALISM
Ref : MAY /2025/ Univ / Con /Confer
Letter Subject : Conferring Letter- Doctor of Honours
Date :18.05.2025

Conferring Doctor of Honours

We are pleased to inform you that in receipt of your application and profile has been approved by the management of INTERNATIONAL PEACE UNIVERSITY after scrutinizing your profile and application, we have decided to felicitate you with HONOURARY DOCTORATE in the category of DOCTOR OF JOURNALISM on the occasion of University's Convocation which will be held on May - 31st - 2025 at Ooty - South India.

Convocation program details will be informed shortly
wishing you All The best

# రైల్వే ప్రయాణికులకు ఇక పై ఆ సౌకర్యం లేదు




రైలు ప్రయాణాల్లో కొన్ని కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. ముఖ్యంగా స్లీపర్ ఏసీ క్లాసుల్లో ప్రయాణించే వారికి రైల్వే శాఖ తీసుకువచ్చిన నూతన నిబంధనలు ప్రయాణ అనుభవాన్ని పూర్తిగా మార్చివేయనున్నాయి. వెయిట్ లిస్ట్ టిక్కెట్లు కలిగిన వారికి ఇకపై రిజర్వేషన్ బోగీల్లో ప్రవేశం లేదని తేల్చి చెప్పింది. ఈ సంచలన నిర్ణయంతో పాటు, రిజర్వేషన్ గడువు తగ్గింపు, ఆన్‌లైన్ బుకింగ్‌లో ఓటీపీ విధానం వంటి మరిన్ని మార్పులు అమల్లోకి రానున్నాయి. ఈ నూతన నిబంధనలు ఏమిటి? భారతీయ రైల్వే ప్రయాణికులకు ముఖ్యంగా స్లీపర్ క్లాస్‌లో ప్రయాణించే వారికి ఇది గమనించదగ్గ విషయం. మే 1, 2025 నుంచి రైల్వే శాఖ ప్రవేశపెట్టిన నూతన నిబంధనల ప్రకారం, ఇకపై వెయిట్ లిస్ట్ కలిగిన టిక్కెట్లతో స్లీపర్ లేదా ఏసీ బోగీల్లో ప్రయాణించేందుకు అనుమతి లేదు. ఈ నిర్ణయం రైళ్లలో పెరుగుతున్న రద్దీని నియంత్రించేందుకు మరియు కన్ఫర్మ్ టిక్కెట్లు కలిగిన ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందించేందుకు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇంతకుముందు వెయిట్ లిస్ట్ టిక్కెట్లు కలిగిన కొందరు ప్రయాణికులు రిజర్వేషన్ బోగీల్లో ప్రయాణించేందుకు ప్రయత్నించేవారు. అయితే, కొత్త నిబంధనల ప్రకారం ఆ అవకాశం ఇకపై ఉండదు. ఆన్‌లైన్ లేదా కౌంటర్ ద్వారా పొందిన వెయిట్ లిస్ట్ టిక్కెట్లు కేవలం జనరల్ (రిజర్వేషన్ లేని) బోగీల్లో ప్రయాణించడానికి మాత్రమే అనుమతించబడతాయి. ఒకవేళ ఎవరైనా ప్రయాణికుడు వెయిట్ లిస్ట్ టిక్కెట్‌తో స్లీపర్ లేదా ఏసీ బోగీలో ప్రయాణిస్తూ పట్టుబడితే, వారికి భారీ జరిమానా విధించబడుతుంది. స్లీపర్ క్లాస్‌లో అయితే రూ. 250 వరకు, ఏసీ క్లాస్‌లో అయితే రూ. 440 వరకు జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. అంతేకాకుండా, వారు ఎక్కిన స్టేషన్ నుంచి తర్వాతి స్టేషన్ వరకు ఛార్జీ కూడా వసూలు చేసే అవకాశం ఉంది. ఈ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని టిక్కెట్ తనిఖీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేయబడ్డాయి. వెయిట్ లిస్ట్ టిక్కెట్లతో రిజర్వేషన్ బోగీల్లోకి ప్రవేశించే ప్రయత్నం చేస్తే వారిని రైలు దింపేసే అధికారం కూడా వారికి ఉంటుంది. రైల్వే శాఖ కేవలం ప్రయాణ నియమాల్లోనే కాకుండా, టిక్కెట్ల రిజర్వేషన్ ప్రక్రియలో కూడా మార్పులు చేసింది. ఇకపై ప్రయాణానికి 120 రోజుల ముందు కాకుండా, కేవలం 60 రోజుల ముందు మాత్రమే రిజర్వేషన్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. టిక్కెట్ల బ్లాకింగ్‌ను నివారించేందుకు మరియు నిజమైన ప్రయాణికులకు టిక్కెట్లు అందుబాటులో ఉంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆన్‌లైన్ టిక్కెట్ల బుకింగ్‌లో భద్రతను మరింత పటిష్టం చేసేందుకు రైల్వే శాఖ ఓటీపీ (వన్‌టైమ్ పాస్‌వర్డ్) విధానాన్ని తప్పనిసరి చేసింది. ఇకపై ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ లేదా యాప్ ద్వారా టిక్కెట్లు బుక్ చేసుకునే ప్రతి ఒక్కరూ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీని నమోదు చేయాల్సి ఉంటుంది. ఇది వినియోగదారుల ఖాతాలను అనధికారికంగా ఉపయోగించకుండా నిరోధిస్తుంది.



# భారీగా తగ్గిన బంగారం ధరలు..

ఏప్రిల్ 22న లక్ష మార్కు దాటేసిన బంగారం ఆ తర్వాత ఆ దూకుడు కొనసాగించలేదు. ఆ రోజు నుంచి ఇప్పటి వరకూ మధ్యలో ఒకటి రెండు సార్లు మాత్రమే పసిడి ధర స్వలంగా పెరిగింది. ఓవరాల్‌గా ఈ నెల రోజుల్లోనే 7 వేల రూపాయల రేటు తగ్గినట్లు మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. తాజాగా.. బంగారం ధర భారీగా తగ్గింది. గత నెల తులం బంగారం లక్షదాటేసింది. అయితే చూస్తుండగానే బంగారం ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. స్టాక్‌మార్కెట్ల జోరుతో దిగివవస్తోంది బంగారం ధర. ఆల్‌టైమ్ హై నుంచి దాదాపు 7వేల రూపాయల మేర పసిడి ధర తగ్గింది. ఏప్రిల్ 22న లక్ష మార్కు దాటేసిన బంగారం ఆ తర్వాత ఆ దూకుడు కొనసాగించలేదు. ఆ రోజు నుంచి ఇప్పటి వరకూ మధ్యలో ఒకటి రెండు సార్లు మాత్రమే పసిడి ధర స్వలంగా పెరిగింది. ఓవరాల్‌గా ఈ నెల రోజుల్లోనే 7 వేల రూపాయల రేటు తగ్గినట్లు మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. తాజాగా.. బంగారం ధర భారీగా తగ్గింది. మంగళవారం తులం బంగారంపై రూ.500 మేర ధర తగ్గింది. 22 క్యారెట్ల బంగారం పదిగ్రాములపై రూ.450, 24 క్యారెట్లపై రూ.490 మేర ధర తగ్గింది. వెండి కిలోపై రూ.1000 మేర ధర తగ్గింది. హైదరాబాద్ 24 క్యారెట్ల బంగారం ధర రూ.95,020గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ. 87,100లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర హైదరాబాద్‌లో రూ.1,08,000లుగా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 87,100, 24 క్యారెట్ల బంగారం ధర రూ.95,020గా ఉంది. కిలో వెండి ధర రూ.1,08,000లుగా ఉంది.ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.87,250, 24 క్యారెట్ల ధర రూ.95,170 గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.87,100, 24 క్యారెట్ల ధర రూ.95,020 గా ఉంది.చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.87,100, 24 క్యారెట్ల రేటు రూ.95,020 గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.87,100, 24 క్యారెట్ల ధర రూ.95,020 గా ఉంది.

# రూ. 6,200 కోట్ల కుంభకోణం !

మనీలాండరింగ్ ఆరోపణలతో యుసిఒ బ్యాంక్ మాజీ సిఎండి సుబోధ్ కుమార్ గోయెల్‌ను అరెస్టు చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) తెలిపింది. కోల్‌కతాకు చెందిన ఓ కంపెనీకి రూ. 6,200 కోట్లకు పైగా బ్యాంకు రుణాలను మళ్లించినట్లు పేర్కొంది. ఈ నెల 16న న్యూఢిల్లీలోని తన నివాసంలో గోయెల్‌ను ఇడి అధికారులు అదుపులోకి తీసుకున్నారు. 17న కోల్‌కతాలోని ప్రత్యేక మనీలాండరింగ్ నిరోధక చట్టం కోర్టులో హాజరుపరచినట్లు, 21న వరకు కస్టడీకి అప్పగించినట్లు ఫెడరల్ ప్రోబ్ ఏజెన్సీ ఓ ప్రకటనలో తెలిపింది. గోయెల్ సిఎండిగా ఉన్న కాలంలో, కొల్‌కతాకు చెందిన సిఎస్‌పిఎల్ కంపెనీకి రూ.6,210.72 కోట్ల నిధులు మళ్లించినట్లు ఇడి తెలిపింది. దీనికి బదులుగా నగదు, స్థిరాస్తులు, ఖరీదైన వస్తువుల రూపంలో గోయెల్ పొందుకున్నట్లు విచారణలో తేలిందని వెల్లడిరచింది. సిఎస్‌పిఎల్ ప్రధాన ప్రమోటర్ అయిన సంజరు సురేఖను గతేడాది డిసెంబర్‌లో ఇడి అరెస్టు చేసింది.




# భారత్, అమెరికా మధ్య కొనసాగుతున్న వాణిజ్య చర్చలు

భారతదేశం, అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలు కొత్త దశలోకి ప్రవేశిస్తున్నాయి. ప్రపంచ ఆర్థిక రంగంలో తమ వ్యాపార సహకారాన్ని మరింత బలోపేతం చేయాలనే సంకల్పంతో ఇరు దేశాలు ముందుకు సాగుతున్నాయి. అందుకు సంబంధించిన చర్చల గురించి కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. మొదటి దశ వాణిజ్య ఒప్పందాన్ని త్వరగా ముగించడంపై భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో భారత వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్, అమెరికా వాణిజ్య కార్యదర్శి హోవార్డ్ లుట్నిక్ వాషింగ్టన్‌లో నేడు (మంగళవారం) సమావేశమయ్యారు. ఈ విషయాన్ని పీయూష్ గోయల్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఓ చిత్రాన్ని పోస్ట్ చేసి తెలిపారు. ఫస్ట్ ఫేస్ చర్చలు పూర్తి చేసే దిశగా మంచి చర్చలు జరిగాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రెండు దేశాల మధ్య మొదటి దశ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చర్చలను వేగవంతం చేయడానికి చర్చలు జరిపారు. ఈ ఒప్పందం ద్వారా భారతదేశం, అమెరికా తమ ఆర్థిక సంబంధాలను కొత్త స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నాయి.

ఈ ఒప్పందం మొదటి దశను ఈ సంవత్సరం సెప్టెంబర్‌అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని రెండు దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ చర్చలలో మార్కెట్ యాక్సెస్, రూల్స్ ఆఫ్ ఒరిజినల్, నాన్‌టారిఫ్ బారియర్స్ వంటి అనేక అంశాలు ఉన్నాయి. అమెరికా.. భారతదేశంలో తమ వస్తువులు ఎదుర్కొంటున్న కొన్ని సుంకేతర అడ్డంకులపై ఆందోళన వ్యక్తం చేసింది. అదే సమయంలో, భారతదేశం తమ శ్రమాధార రంగాలైన టెక్స్‌టైల్స్, రత్నాలు, ఆభరణాలు, లెదర్ గూడ్స్, గార్మెంట్స్, ప్లాస్టిక్స్, రసాయనాలు, రొయ్యలు, నూనె గింజలు, రసాయనాలు, ద్రాక్ష, అరటి పండ్లు వంటి ఉత్పత్తులకు సుంకాల సడలింపులను కోరుతోంది. మరోవైపు, అమెరికా కొన్ని పారిశ్రామిక వస్తువులు, ఆటోమొబైల్స్ (ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు), వైన్స్, పెట్రోకెమికల్ ఉత్పత్తులు, డైరీ, వ్యవసాయ ఉత్పత్తులైన ఆపిల్స్, ట్రీ నట్స్ వంటి రంగాలలో సుంకాల సడలింపులను కోరుతోంది. ఈ ఒప్పందం ద్వారా రెండు దేశాలు తమ వాణిజ్య లోటును తగ్గించుకోవడానికి, పరస్పర లాభాలను సాధించడానికి ప్రయత్నిస్తున్నాయి.



# విదేశీ కంపెనీలపై పారాహుషార్

దొడ్డి దారిన భారత కంపెనీలను చేజిక్కించుకునే విదేశీ కంపెనీలకు చెక్ పెట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ఇప్పటికే ఉన్న విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) నిబంధనలనూ సమీక్షిస్తున్నట్లు సమాచారం. దాదాపు తుది దశకు చేరిన కొత్త నిబంధనలను ప్రభుత్వం త్వరలోనే ప్రకటిస్తుందని భావిస్తున్నారు. చైనాతో సహా భారత్‌తో భూ, సముద్ర సరిహద్దులు ఉన్న దేశాల నుంచి వచ్చే ఎఫ్‌డీఐపై ఇప్పటికే అనేక ఆంక్షలు ఉన్నాయి. ఈ కంపెనీలు భారత్‌లో సొంత కంపెనీలు పెట్టాలన్నా లేదా స్థానిక సంస్థలతో కలిసి జాయింట్ వెంచర్ కంపెనీలు ఏర్పాటు చేయాలన్నా ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి. అయినా చైనాకు చెందిన కొన్ని కంపెనీలు దొడ్డి దారిన దేశీయ కంపెనీల ముసుగులో భారత్‌లో తమ సొంత వ్యాపారాలు ఏర్పాటు చేస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఎఫ్‌డీఐ నిబంధనలను మరింత కట్టుదిట్టం చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు సమాచారం. కొత్త నిబంధనలతో దేశంలోని విదేశీ కంపెనీలు తమ వాటాలు బదిలీ చేయాలన్నా ప్రభుత్వ ముందస్తు అనుమతిని తప్పనిసరి చేయబోతున్నారు.



తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ఈ తప్పులను వదిలితేనే మనిషికి మోక్షం దొరుకుతుందట..!



శ్రీమద్ భగవద్గీతలో శ్రీకృష్ణుడు మనిషిని అధోగతి పాలు చేసే మూడు ప్రధానమైన దోషాల గురించి వివరించాడు. అవి కామం, క్రోధం, దురాశ. ఈ మూడు గుణాలు మన అంతర్గత శాంతిని కలవరపరుస్తాయి. వీటిని పూర్తిగా విడిచిపెట్టడం ద్వారానే జీవితం సానుకూలమైన మార్గంలో కొనసాగుతుందని భగవద్గీత బోధిస్తుంది. శ్రీమద్ భగవద్గీతను కేవలం మత గ్రంథంగా కాదు.. మన జీవన విధానాన్ని మార్గనిర్దేశం చేసే అమూల్య గ్రంథంగా కూడా పరిగణిస్తారు. ఇందులో శ్రీకృష్ణుడు ఇచ్చిన బోధనలు ఈనాటి జీవితానికి కూడా అత్యంత ప్రాముఖ్యంగా వర్తిస్తాయి. గీతలో ఆయన మూడు ముఖ్యమైన దోషాలను పేర్కొన్నారు. ఇవి మన ఆత్మబలాన్ని తగ్గించి.. మనల్ని నరక మార్గంలోకి నడిపించే ప్రమాదం ఉందని చెప్పారు. భగవద్గీతలో కామం, కోపం, దురాశ అనే మూడు దోషాలు మనిషిని దిగజార్చే ద్వారాలుగా పేర్కొనబడ్డాయి. వీటి గురించి భగవద్గీత శ్లోకం (అధ్యాయం 16, శ్లోకం 21) ఇలా చెబుతుంది

త్రివిధం నరకస్యేదం ద్వారం నాశనమాత్మనః
కామః క్రోధస్తథా లోభస్తస్మాదేతత్రయం త్యజేత్

అంటే ఈ మూడు దోషాలు (కామం, కోపం, దురాశ) నరకానికి తెరవబడే ద్వారాలే. కాబట్టి వీటిని వెంటనే వదిలేయాలి.కామం అంటే సాధారణ కోరికలు ఎక్కువై, వాటిని ఎలాగైనా తీర్చుకోవాలనే బలమైన ఆలోచన కలగడం. ఈ కోరిక నెరవేరకపోతే మనసు లోతుల్లో అసంతృప్తి పెరుగుతుంది. ఆ అసంతృప్తి నుంచి మనిషి ఆత్మవిశ్వాసం కోల్పోతాడు. ఎప్పటికీ తీరని కోరికలు మనిషిని స్వార్థంతో నడిపిస్తాయి. స్వార్థం వల్ల ఇతరులకు హాని చేసే దిశగా అడుగులు వేస్తాడు. ఈ విధంగా కామం ఆత్మను కలుషితం చేస్తుంది. కోపం అనేది అంతరంగాన్ని కాల్చే అగ్ని. ఇది మొదట మనలోనే నాశనాన్ని ప్రారంభిస్తుంది. కోపంలో ఉన్న మనిషి సరైన నిర్ణయం తీసుకోలేడు. అతనికి నిజం, తప్పు మధ్య తేడా స్పష్టంగా కనిపించదు. కోపం వల్ల మన మాటల్లో కఠినత్వం, ద్వేషం పెరుగుతుంది. ఇది మన ఆధ్యాత్మిక జీవనంలో క్షీణతకు కారణమవుతుంది. దురాశతో ఉండే వ్యక్తికి ధనం ఎంత ఉన్నా సరిపోదు. అతనికి ఎప్పటికీ తృప్తి ఉండదు. ఇతరుల కంటే ధనం ఎక్కువగా కావాలని కోరుకుంటాడు. కొన్ని సందర్భాల్లో ధనం కోసం ధార్మిక పరిమితుల్ని దాటి పోతాడు. ఇది నెమ్మదిగా అతన్ని తప్పుడు మార్గాల్లోకి నడిపిస్తుంది. దురాశ వల్ల అతను పాపానికి లోనవుతాడు. శ్రీకృష్ణుడు భగవద్గీతలో చెప్పింది ఏంటంటే.. ఈ మూడు దోషాలను పూర్తిగా వదిలినపుడు మాత్రమే మనిషి మోక్షానికి చేరుకోగలడు. కామం, కోపం, దురాశను నియంత్రించడమే ఆత్మరక్షణకు మొదటి అడుగు. వీటిని నియంత్రించడం ద్వారా శాంతిని, లోతైన ఆనందాన్ని పొందవచ్చు. మన జీవితంలో భగవద్గీత బోధనలు పాటించడమే మన ఆత్మ అభివృద్ధికి సహాయపడుతుంది. ఈ మూడు దోషాల్ని పూర్తిగా వదిలి, ఆత్మ నియంత్రణతో జీవించాలంటే చక్కటి ఆలోచనలు, మంచి చర్యలు అవసరం. మనం ఈ మార్గంలో నడిచినప్పుడు జీవితం మంచి దిశలో నడుస్తుంది.



# ఈ వస్తువులు ఇతరులకు ఇవ్వకండి


మన పూర్వీకులు కొన్ని వస్తువులను ఎప్పుడూ వేరొకరికి ఇవ్వకూడదని చెబుతారు. ఇవి శక్తిని, అదృష్టాన్ని సూచించే ప్రత్యేక వస్తువులు. ఇవి పంచితే మన శుభ శక్తి తగ్గి.. ప్రతికూల ఫలితాలు వస్తాయని నమ్మకం. మన జీవితంలో కొన్ని వస్తువులు చాలా ప్రత్యేకంగా ఉంటాయి. ఇవి శక్తిని, అదృష్టాన్ని సూచిస్తాయి. అలాంటి వస్తువులను వేరొకరికి ఇవ్వడం వల్ల ఆ శక్తి మన నుండి పోతుందని నమ్మకం ఉంది. ఇది సంప్రదాయం మాత్రమే కాదు.. అనుభవంతో కూడిన జీవన జ్ఞానం. సింధూరం ఒక వివాహిత స్త్రీకి గుర్తు. ఇది ఆమె సంసారానికి రక్షణగా భావించబడుతుంది. సింధూరాన్ని వేరొకరికి ఇవ్వడం వల్ల ఆమె వైవాహిక జీవితంలో కలహాలు లేదా దురదృష్టం వచ్చేందుకు అవకాశం ఉందని నమ్మకం ఉంది. తినకుండా మిగిలిన ఆహారాన్ని వేరొకరికి ఇవ్వడం అనాగరికంగా భావించబడుతుంది. ఇది ఆరోగ్య సమస్యలతో పాటు ప్రతికూల శక్తులు ఇంట్లోకి రావడానికి కారణమవుతుందని చెప్పబడుతుంది. చీపురును లక్ష్మిని సూచించే వస్తువుగా పరిగణిస్తారు. దానిని వేరొకరికి ఇవ్వడం డబ్బు నష్టానికి దారి తీస్తుంది. అలాగే ఇంట్లో శాంతి తగ్గిపోవచ్చు. వాడిన, పాడైపోయిన బట్టలను ఇతరులకు ఇవ్వడం మంచిది కాదు. ముఖ్యంగా లోదుస్తులు, నైట్ డ్రెస్ వంటివి పూర్తిగా వ్యక్తిగతమైనవి. ఇవి ఇవ్వడం వల్ల మన శక్తి బదిలీ అవుతుందని నమ్మకం ఉంది. వాచ్ సమయాన్ని తెలియజేస్తుంది. దాన్ని వేరే వాళ్లకు ఇస్తే మన జీవిత గమనంలో మార్పులు వస్తాయని నమ్ముతారు. కర్చీఫ్ మనలోని బాధలు, సంతోషాలను సూచిస్తుంది. వీటిని ఇతరులకు ఇవ్వడం వల్ల బంధాలు బలహీనపడే అవకాశం ఉందని భావిస్తారు. బూట్లు, చెప్పులు అపవిత్రంగా భావిస్తారు. ఇవి పంచడం శుభకరం కాదు. అలాగే కాలి మెట్టలు స్త్రీకి గృహస్త జీవితం గుర్తు. ఇవి పంచడం చెడ్డ ఫలితాలకు దారి తీయవచ్చు. గాజులు కూడా ఒక వివాహిత జీవితంలో శక్తికి సంకేతం. విరిగిన గాజులను వేరొకరికి ఇవ్వడం వల్ల దాంపత్య సంబంధాలలో విభేదాలు రావచ్చు. పుట్టిన బిడ్డ బట్టలు చాలా పవిత్రంగా భావిస్తారు. ఇవి సున్నితమైన శక్తిని కలిగి ఉంటాయి. వీటిని వేరొకరికి ఇవ్వడం వల్ల ఆ శిశువు ఆరోగ్యంపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. పెళ్లి వేళ ధరించే దుస్తులు జీవితంలో ఎంతో ముఖ్యమైనవి. ఇవి శుభ శక్తిని కలిగి ఉంటాయని నమ్మకం. ఇవి పంచడం వల్ల ఆ శక్తి ఇతరులకు బదిలీ అయ్యే అవకాశం ఉంది. మంగళసూత్రం ఒక మహిళకు వివాహ బంధాన్ని సూచించే పవిత్ర చిహ్నం. ఇది ఆమె జీవితంలో భద్రత, శాంతి, ఆనందానికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ మంగళసూత్రాన్ని ఇతరులకు ఇవ్వడం అశుభంగా పరిగణించబడుతుంది. ఇది దాంపత్య జీవితంలో కలతలు తెచ్చే అవకాశం ఉంది. ఇలాంటి విషయాల్లో జాగ్రత్త వహించడం వల్ల మన జీవితంలో శాంతి, ఆనందం నిలుస్తాయి.

# కొత్తగా పెండ్లయినోళ్లు శివుని గుడికి తొందరగా వెళ్లొద్దట..!




కొత్తగా పెళ్లైన జంటలు దేవాలయాలను సందర్శించాలనుకోవడం సహజం. అయితే శివుని ఆలయం మాత్రం వీరు తక్షణం దర్శించరాదని కొంతమంది నమ్మకం. ఇది శివుడు భోలే శంకరుడిగా పిలవబడే తత్వానికి సంబంధించిన నమ్మకంతో సంబంధం కలిగి ఉంటుంది. శివ పార్వతుల బంధం చాలా ప్రత్యేకమైనది. కొంతమంది శివుడిని ప్రేమకు చిహ్నంగా చూస్తారు. ఆయన దివ్యమైన తపస్సు, సాధనతో సమానంగా పార్వతి ప్రేమను గౌరవించిన తీరు కారణంగా ఇది గుర్తింపు పొందింది. కానీ అదే సమయంలో మరికొంతమంది కొత్తగా పెళ్లైన జంటలు శివుడిని దర్శించకూడదని అంటారు. శివుడు పార్వతిని వివాహం చేసుకున్నా..ఎక్కువగా తపస్సులో ఉండేవారు. ఆయన జీవితం తరచూ ఏకాంతంలో గడిచేది. అందుకే శివుడిని దర్శించే జంటలు కూడా తనలా ఏకాంతంలో ఉండే పరిస్థితిని ఎదుర్కోవచ్చని భావిస్తున్నారు. ఈ నమ్మకం ప్రకారం పెళ్లైన వెంటనే శివుడిని దర్శించడం వల్ల సంసార జీవితంలో ఒంటరితన భావనలు మొదలవుతాయని చెబుతారు. కొంతమంది కొత్తగా పెళ్లైన దంపతులు హనీమూన్ కు మతపరమైన ప్రదేశాలను ఎంచుకుంటారు. కానీ వాస్తవానికి హనీమూన్ అనేది దంపతులు తమ మధ్య సాన్నిహిత్యం పెంపొందించుకునే ప్రత్యేక సమయం. అలాంటి సమయంలో దేవాలయాల వంటి పవిత్రమైన స్థలాలకు వెళ్లడం అనేది శుభసూచకంగా పరిగణించబడదు. ముఖ్యంగా శివాలయానికి ఈ సమయంలో వెళ్లకూడదన్న నమ్మకం కొన్ని చోట్ల ప్రాచుర్యంలో ఉంది. ఎందుకంటే ఆ వాతావరణం శాంతిగా, భక్తి భావంతో ఉండేలా ఉండాలని భావిస్తారు. పురాణాల ప్రకారం శివలింగం పరమశివుని శక్తి స్వరూపంగా భావించబడుతుంది. దాన్ని స్పృశించడం వల్ల శుభ ఫలితాలు లభిస్తాయనే నమ్మకం ఉంది. అయితే కొత్తగా పెళ్లైన వధూవరులు ఈ సమయంలో శివలింగాన్ని తాకకూడదని చెప్పబడుతుంది. శివలింగం స్థానంలో పార్వతీ దేవిని పూజించడం శుభకార్యంగా పరిగణించబడుతుంది. ఇది దంపతుల మధ్య సఖ్యతను పెంచి వారి దాంపత్య జీవితం సుఖంగా సాగేందుకు సహాయపడుతుందని విశ్వసిస్తారు. పెళ్లైన వెంటనే పార్వతి దేవిని పూజించడం శుభప్రదమని అనేక పురాణాలు, గ్రంథాలు సూచిస్తున్నాయి. ఆమె కరుణ, శాంతి, ఐశ్వర్యం, సంతోషం వంటి శక్తుల ప్రతిరూపంగా భావించబడుతుంది. పార్వతీ దేవిని భక్తితో పూజించడం ద్వారా దాంపత్య జీవితం ప్రేమతో పరిపూర్ణంగా మారుతుందనే విశ్వాసం ఉంది. అందువల్ల కొత్తగా పెళ్లైన దంపతులు ఆమెను ఆరాధించడం ద్వారా శుభారంభంతో జీవితం ప్రారంభించవచ్చు. పెళ్లైన కొత్త జంటలు శివుడిని దర్శించకూడదన్న నమ్మకం పూర్వీకుల విశ్వాసాలపై ఆధారపడినదే. శివుడిపై భక్తి భావం నిలుపుకుంటూనే.. జీవితం ప్రారంభంలో పవిత్రతకు ప్రాధాన్యత ఇచ్చే ఉద్దేశంతో పార్వతి దేవిని పూజించడం శుభప్రదంగా భావించబడుతుంది.

# దోమల సమస్యతో ఇబ్బందిపడుతున్నారా!



ఏ సీజన్‌లో నైనా దోమల బెడద తప్పని సరి. ఈ దోమలు డెంగ్యూతో సహా ఇతర వ్యాధులను త్వరగా వ్యాపింపజేస్తాయి. దీంతో ఈ దోమల నుంచి రక్షించుకోవడానికి ఇంటి కిటికీలకు మేస్ లు వేసుకుంటారు. ఇంట్లో సాయత్రం అయితే చాలు గుడ్ నైట్ వంటి వాటిని ఉపయోగిస్తారు. అయితే దోమలు ఇంట్లో అడుగు పెట్టకుండా కొన్ని రకాల మొక్కలు పెంచుకోవచ్చు అని తెలుసా.. మీ ఇంటి చుట్టూ ఈ మొక్కలను నాటడం ద్వారా సహజంగా దోమలను వదిలించుకోవచ్చు. వర్షాకాలంలోనే కాదు..ప్రతి సీజన్‌లోనూ దోమల బెడద ఉంటుంది. ముఖ్యంగా సాయంత్రం వేళల అయితే చాలు దోమలు ఇళ్లలోకి ప్రవేశిస్తాయి. అవి కుడితే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులబారిన పడాల్సి ఉంటుంది. ఇంట్లోకి వచ్చే ఈ దోమలను నియంత్రించడానికి కొంతమంది కాయిల్స్ , స్ప్రేలను కూడా ఉపయోగిస్తారు. అయితే ఈ రసాయనాలతో నిండిన ఉత్పత్తులు మన ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి. కనుక ఇంట్లో కొన్ని రకాల మొక్కలను పెంచుకోవడం వలన దోమల సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. తులసి మొక్క: మీ ఇంటి చుట్టూ తులసి మొక్కలను పెంచుకోవడం వలన దోమల బెడద నుండి బయటపడవచ్చు. తులసి మొక్కకు ఆధ్యాత్మిక పరంగా ప్రాముఖ్యత కలిగినా దీనిలో అనేక ఔషధ గుణాలున్నాయి. తులసి మొక్క ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. అంతే కాదు తులసి మొక్క స్వచ్ఛమైన గాలిని కూడా ఇస్తుంది. దోమల ప్రమాదాల నుంచి కూడా మనల్ని రక్షిస్తాయి. బంతి పువ్వుల మొక్కలు: బంతి పువ్వుల మొక్కలు , పువ్వులు చూడటానికి చాలా ఆకర్షణీయంగా ఉంటాయి. వీటిని ఇంట్లో పెంచుకోవడం వలన ఇంటి అందాన్ని పెంచడమే కాకుండా, దోమల బెడదను కూడా నియంత్రిస్తుంది. అవును దోమలు బంతి పువ్వుల వాసనను ఇష్టపడవు . టికి దూరంగా ఉండాలని కోరుకుంటాయి. అందువల్ల ఈ మొక్కలను మీ ఇంటి దగ్గర పెంచుకోవడం వల్ల దోమలను సులభంగా వదిలించుకోవచ్చు.రోజ్మేరీ మొక్క: రోజ్మేరీ మొక్కలను సహజ దోమల నివారిణిగా పరిగణిస్తారు. దోమలు వీటి ఘాటు వాసనను ఇష్టపడవు. కనుక ఈ మొక్కలను ఇంటి చుట్టూ పెంచుకోవడం వలన మీరు దోమల బెడద నుండి సులభంగా బయటపడవచ్చు. నిమ్మ గడ్డి: దోమలను తరిమికొట్టడంలో నిమ్మ గడ్డి కూడా చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. అవును, దోమలకు ఈ మొక్క వాసన నచ్చదు. దాని వాసన దోమలను చికాకు పెడుతుంది. కనుక ఈ మొక్కను మీ ఇంటి ముందు లేదా మీ బాల్కనీలో పెంచుకుంటే మీరు దోమల ముప్పును తగ్గించవచ్చు.పుదీనా మొక్క: పుదీనా ఆకులు అనేక ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తాయి. అదేవిధంగా ఈ పుదీనా మొక్కలను ఇంట్లో పెంచుకుంటే దోమల బెడద నుంచి కూడా బయటపడవచ్చు. ఈ మొక్క సువాసన దోమలు, కీటకాలు , సాలె పురుగులను దూరంగా ఉంచుతుంది. మీకు కావాలంటే ఇంట్లో పుదీనా నూనెను కూడా స్ప్రే చేసుకోవచ్చు. లావెండర్ మొక్క: లావెండర్ ముఖ్యమైన నూనె మానసిక ఆరోగ్యానికి చాలా మంచిదని భావిస్తారు. అదేవిధంగా లావెండర్ మొక్క సువాసన కూడా దోమలను తరిమికొట్టడంలో సహాయపడుతుంది. మీ ఇంటి ప్రాంగణంలో, బాల్కనీలో లేదా కిటికీ దగ్గర లావెండర్ మొక్కను ఉంచడం ద్వారా దోమలు మీ ఇంట్లోకి రాకుండా నిరోధించవచ్చు.

# ఓర్పుకు నిదర్శనం ఈ జంతువు..



మన జీవితం సహనంతో ఒక పద్ధతి ప్రకారం సాగాలంటే కొన్ని జంతువుల నుంచి మనం నేర్చుకోవాల్సింది చాలా ఉంది. గాడిద ను మనం చిన్న చూపు చూసినా .. దాని జీవించే విధానం, దాని ప్రవర్తన మనకు ఎన్నో విషయాలను తెలియజేస్తుంది. గాడిద అనే మాటను కొందరు ఎగతాళి చేయడానికి వాడుతుంటారు. గాడిదకు కర్పూరం వాసన తెలుసా..? లాంటి సామెతలు అందుకే పుట్టాయి. కానీ నిజానికి ఇవన్నీ గాడిద నిజమైన స్వభావానికి చాలా దూరంగా ఉంటాయి. మనం గాడిదను ఎంత తక్కువగా మాట్లాడినా.. దాని గొప్ప లక్షణాల గురించి మనకు చాలా తక్కువ తెలుసు. గాడిదలు కష్టపడే జంతువులు. ఇవి తెలివిగలవిగా కూడా ఉంటాయి. వాటికి ఓపిక ఎక్కువగా ఉంటుంది. అవి తమ దారిలో అడ్డంకులు గుర్తించగలవు. అవసరమైతే మార్గాన్ని మార్చుకుని సమస్యను పరిష్కరించగలవు. ఇవి ప్రయాణంలో సమస్యలపై స్వతహాగా పరిష్కారం కనుగొనగలవు. గాడిదలు మానవ అభివృద్ధికి తోడుగా పనిచేసే జంతువులలో ఒకటి. ఇవి బలమైన కాళ్లతో భారాన్ని మోయగలవు. ఇవి చిన్నగా కనిపించినా చాలా బలం ఉంటుంది. గాడిదలు ఎక్కువ తినకపోయినా.. ఎక్కువ పని చేస్తాయి. వీటిపై ఎక్కువ బరువును మోపవచ్చు. గాడిద శాస్త్రీయ నామం ఈక్వస్ అసినస్. ప్రపంచంలో దాదాపు 40 రకాల గాడిదలు ఉన్నాయి. వాటి ముఖం మీద ముక్కు దగ్గర తెల్లగా ఉంటుంది. గాడిదలు సుమారు 90 నుంచి 140 సెంటీమీటర్ల వరకు పెరుగుతాయి. ఇవి దాదాపు 27 నుంచి 40 సంవత్సరాల వరకు బతకగలవు. ఇవి చేసే హీ హా అనే శబ్దం చాలా ప్రత్యేకమైనది. గాడిదలు బాగా ఎక్కువ శబ్దం చేసే జంతువుల్లో ఒకటి. యంత్రాలు లేని రోజుల్లో గాడిదలను ప్రయాణించడానికి, బరువులు మోయడానికి ఉపయోగించేవారు. పొలం పనులకు, బండ్లు లాగడానికి, నీళ్లు తీసుకురావడానికి, ఇటుకలు లాంటి నిర్మాణ సామాగ్రిని ఒక చోటు నుంచి ఇంకో చోటుకు తరలించడానికి ఇవి చాలా ఉపయోగపడేవి. రోమన్లు గాడిద పాలను మందుగా వాడేవారు. ఇంగ్లాండ్‌లో కొన్ని ప్రాంతాల్లో అయితే చిన్న పిల్లలకు తల్లి పాల బదులుగా గాడిద పాలను ఇచ్చేవారు. గాడిద తన ముందున్న నేలను వెనకున్న బరువును సరిగ్గా చూసుకొని తాను కింద పడకుండా బ్యాలెన్స్ చేసుకుంటుంది. ఇవి చాలా బలంగా ఉంటాయి. మన దేశంలో చేసిన ఒక పరిశోధన ప్రకారం గాడిదలు తమ బరువు కంటే రెండు రెట్లు ఎక్కువ బరువును కూడా మోయగలవు. బండ్లు లాగడంలో కూడా ఇవి చాలా బాగా ఆరితేరినవి. గాడిద పాలు పోషకాలు కలిగి ఉంటాయి. ఆరోగ్యానికి కూడా మంచిది. కొన్ని రోగాలను తగ్గించడంలో కూడా సహాయపడతాయి. అందుకే వాటిని ఎక్కువ ధరకు అమ్ముతారు. గాడిదలు మనకు ఓర్పు, శాంతి, క్రమశిక్షణ, కష్టపడి పనిచేయడం వంటి విలువలను నేర్పిస్తాయి.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# 'వార్ 2' టీజర్ వచ్చేసింది



ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా 'వార్ 2' నుంచి అప్‌డేట్ వస్తుందని తెలిసినప్పటి నుంచి ఆయన అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఆసక్తిగా ఎదురుచూశారు. ఇప్పుడా క్షణం వచ్చేసింది. 'వార్ 2' టీమ్ టీజర్‌ను విడుదల చేసింది. ఇందులో ఎన్టీఆర్ పవర్‌ఫుల్‌గా కనిపించారు. నా గురించి తెలియదేమో.. ఇప్పుడు తెలుసుకుంటావ్.. 'గెట్ రెడీ ఫర్ ద వార్' అంటూ ఎన్టీఆర్ డైలాగ్, యాక్షన్ సన్నివేశాలతో ఉన్న ఈ టీజర్ ఆకట్టుకుంటోంది. హృతిక్ రోషన్, ఎన్టీఆర్ కీలక పాత్రల్లో రూపొందుతున్న ఈ యాక్షన్ థ్రిల్లర్‌కు అయాన్ ముఖర్జీ దర్శకుడు. కియారా అడ్వాణీ కథానాయిక. ఈ చిత్రం ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.



# మెగా మూవీలో వెంకీ మాస్ ?

షూటింగ్ ప్రారంభం కాకముందే ప్రమోషన్లతో హోరెత్తిస్తున్న దర్శకుడు అనిల్ రావిపూడి మెగా 157 కోసం దాచిపెట్టిన అస్త్రాలను ఒక్కొక్కటిగా బయటికి తీసేందుకు రెడీ అవుతున్నాడు. ఇందులో విక్టరీ వెంకటేష్ ఒక ప్రత్యేక పాత్ర చేస్తున్న సంగతి పూజ ఓపెనింగ్ రోజే లీకయ్యింది కానీ దానికి సంబంధించిన సరైన సమాచారం లేకపోవడంతో ఫ్యాన్స్ కొంత అయోమయానికి గురయ్యారు. నిజంగా ఉన్నారా లేదా అనే దాని గురించి సరైన క్లారిటీ లేకపోయింది. ఇప్పుడూ అధికారిక ముద్ర లేదు కానీ విశ్వసనీయ వర్గాల ప్రకారం మొదటిసారి చిరంజీవి, వెంకటేష్ కాంబోని ఆన్ స్క్రీన్ మీద వచ్చే సంక్రాంతికి చూడబోతున్నాం. ఇన్ సైడ్ టాక్ ప్రకారం వెంకీ పాత్ర సుమారు 25 నిమిషాల పాటు ఉంటుందని తెలిసింది. సెకండాఫ్ లో ఒక ముఖ్యమైన ఎపిసోడ్ దగ్గర ఎంట్రీ ఇస్తారని, అక్కడి నుంచి చిరుతో కలిసి చేసే ఎంటర్ టైన్మెంట్ కి థియేటర్ పైకప్పులు యెగిరిపోవడం ఖాయమని యూనిట్ నుంచి వినిపిస్తున్న అనఫీషియల్ టాక్. టాలీవుడ్ సీనియర్ స్టార్లలో బలమైన కామెడీ టైమింగ్ ఉన్న ఈ ఇద్దరూ కలిసి దానికి అనిల్ రావిపూడి పెన్ను తోడైతే నవ్వుల అరాచకం ఏ స్థాయిలో ఉంటుందో వేరే చెప్పనక్కర్లేదు. అంతే కాదు బోనస్ గా ఈ కాంబోలో ఒక మంచి ఎలివేషన్ తో కూడిన ఫైట్ ఎపిసోడ్, పాట కూడా ఉంటాయట. సో మెగా ప్లస్ విక్టరీతో హోరెత్తిపోవడం దాదాపు ఖాయమే. ఇటీవలే నయనతార ప్రోమోతో పరిశ్రమను ఆశ్చర్యపరిచిన అనిల్ రావిపూడి ప్రమోషన్ల విషయంలో తనకు ఎవరూ సాటిరారని మరోసారి ఋజువు చేసుకున్నాడు.

# త్రివిక్రమ్ మల్టీస్టారర్..?



'గుంటూరు కారం' తర్వాత త్రివిక్రమ్ శ్రీనివాస్ చేసేది అల్లు అర్జున్ సినిమానే అని అంతా అనుకున్నారు. కెరీర్లో తొలిసారిగా ఒక భారీ ఈవెంట్ ఫిలిం, అది కూడా పాన్ ఇండియా స్థాయిలో చేయడానికి త్రివిక్రమ్ సన్నాహాలు చేసుకున్నాడు. ఇది ఇండియన్ ఫిలిం హిస్టరీలోనే బిగ్గెస్ట్ ఫిలిమ్స్‌లో ఒకటి అవుతుందని వార్తలు వచ్చాయి. కానీ తీరా చూస్తే.. అల్లు అర్జున్ 'పుష్ప-2' తర్వాత ఈ సినిమాను పట్టాలెక్కించకుండా అట్లీ సినిమాను మొదలుపెట్టేస్తున్నాడు. అలా అని త్రివిక్రమ్ సినిమా ఆగిపోయినట్లేమీ కాదు. అట్లీ సినిమా తర్వాత బన్నీ కచ్చితంగా ఈ సినిమా చేస్తాడనే అంటున్నారు. ఈ లోపు త్రివిక్రమ్ తక్కువ టైంలో ఒక సినిమా చేసేయడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు ఇటీవల జోరుగా వార్తలు వస్తున్నాయి. ఎన్నో ఏళ్ల నుంచి చర్చల్లో ఉన్న విక్టరీ వెంకటేష్ సినిమాను త్రివిక్రమ్ టేకప్ చేస్తున్నట్లు తెలుస్తోంది. త్రివిక్రమ్ రచనలో వెంకీ చేసిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి ఎంతగా ప్రేక్షకులను అలరించాయో తెలిసిందే. త్రివిక్రమ్ దర్శకత్వంలోనూ వెంకీ నటించడానికి అమితాసక్తి చూపించాడు కానీ.. చర్చల దశను దాటి ఆ సినిమా ముందుకు వెళ్లలేదు. ఐతే ఈ ఏడాది సంక్రాంతికి 'సంక్రాంతికి వస్తున్నాం'తో బ్లాక్ బస్టర్ కొట్టిన వెంకీ.. తర్వాత ఏ కొత్త సినిమాను మొదలుపెట్టలేదు. వేరే ప్రాజెక్ట్ అనుకున్నప్పటికీ.. త్రివిక్రమ్ అందుబాటులోకి రావడంతో ఆ సినిమానే చేయడానికి రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. వెంకీ-త్రివిక్రమ్ కాంబినేషన్ అనగానే తెలుగు ప్రేక్షకుల్లో ఎక్కడ లేని ఉత్సాహం వస్తోంది. వీరి కలయికలో సూపర్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ వస్తుందని ఆశిస్తున్నారు. ఐతే దీనికే ఎగ్జైట్ అవుతుంటే.. ఈ చిత్రంలో రామ్ చరణ్ కూడా నటిస్తాడనే రూమర్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. నిజంగా ఈ కాంబో వర్కవుట్ అయితే అదిరిపోతుంది. కానీ ఓవైపు 'పెద్ది'తో ఫుల్ బిజీగా ఉంటూ.. ఇంకోవైపు సుకుమార్ సినిమాను కూడా చేయాల్సిన చరణ్.. మధ్యలో ఖాళీ చేసుకుని త్రివిక్రమ్-వెంకీ సినిమాలో నటిస్తాడా అన్నది ప్రశ్న.

# మణిరత్నం కోసం ప్రశాంత్‌నీల్ కాంప్రోమైజ్ ?

జూనియర్ ఎన్టీఆర్ తో ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న డ్రాగన్ (ప్రచారంలో ఉన్న టైటిల్) లో హీరోయిన్ గా రుక్మిణి వసంత్ ని ఎంచుకున్నప్పుడు ఆమె ఏడాది పాటు ఏ ఇతర సినిమాలో నటించకూడదనే కండీషన్ పెట్టినట్టు గత ఏడాదే వార్తలు వచ్చాయి. దానికి తగ్గట్టే రుక్మిణి ఆల్రెడీ షూటింగ్ లో ఉన్నవి కాకుండా కొత్తగా ఒప్పుకున్న కమిట్ మెంట్లు కనిపించలేదు. ఇది రాజమౌళి ఫార్ములా. తన హీరో హీరోయిన్లను పక్కా కండీషన్లతో లాక్ చేసుకోవడం నిన్న ఆర్ఆర్ఆర్ దాకా చేస్తూనే వచ్చారు. నీల్ కూడా అదే పాటించారు అనుకున్నారు. కానీ మణిరత్నం కోసం ఈ నిబంధనని నీల్ పక్కనపెట్టారని లేటెస్ట్ టాక్. దగ్ లైఫ్ తర్వాత మణిరత్నం ఒక రొమాంటిక్ ఎంటర్ టైనర్ ప్లాన్ చేసుకున్నారట. దానికి హీరోగా నవీన్ పోలిశెట్టిని ఎంచుకున్నట్టు కాస్త గట్టిగానే వినిపిస్తోంది. అధికారిక ధృవీకరణ లేదు కానీ ప్రాజెక్టు లాకైపోయిందని వినిపిస్తోంది. హీరోయిన్ గా రుక్మిణి వసంత్ ని తీసుకున్నారట. అదే నిజమైతే ప్రశాంత్ నీల్ రాజీ పడినట్టే అనుకోవాలి. ప్రస్తుతం సితార బ్యానర్ లో అనగనగా ఒక రాజు చేస్తున్న నవీన్ ఒక టైంలో ఒక సినిమాని మాత్రమే సెట్స్ పై ఉంచుతున్నాడు. దీని తర్వాత ఏదనే క్లారిటీ ఇప్పటిదాకా లేదు. చూస్తుంటే ఫైనల్ గా మణిరత్నం లాంటి కల్ట్ డైరెక్టర్ లో పడటం ఖాయంగానే కనిపిస్తోంది. వినడానికి బాగానే ఉంది కానీ ట్రెండ్ కి కాస్త దూరంగా వెళ్తున్న మణిరత్నం నవీన్ పోలిశెట్టి మీద ఎలాంటి సబ్జెక్టు రాసుకుని ఉంటారనేది ఆసక్తికరంగా మారింది. తనలో కామెడీ టైమింగ్ వాడుకునే హాస్యం మణిరత్నం రాయలేరు.





# ముంబైలో మిరాయ్

ముంబై గుహల్లో తేజా సజ్జా సాహసాలు చేస్తున్నారు. ఎందుకంటే యాక్షన్ అడ్వెంచర్ ఫిల్మ్ 'మిరాయ్' కోసం. తేజా సజ్జా, రితికా నాయక్ జంటగా, మంచు మనోజ్ విలన్ గా నటిస్తున్న సినిమా 'మిరాయ్'. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఆగస్టులో రిలీజ్ కానుంది. ఈ చిత్రంలో సూపర్‌యోధగా తేజ కనిపిస్తారు.

తాజాగా 'మిరాయ్' కొత్త షెడ్యూల్ షూటింగ్ చిత్రీకరణ ముంబైలోని చారిత్రక గుహల్లో ప్రారంభమైంది. తేజ , ఇతర ప్రధాన పాత్రధారులు ఈ షూటింగ్‌లో పాల్గొంటున్నారని మేకర్స్ తెలిపారు."మిరాయ్' కోసం తేజా సజ్జ పూర్తిగా మేకోవర్ అయ్యారు. 2డీ, 3డీ ఫార్మాట్స్‌లో ఎనిమిది భాషల్లో ఈ చిత్రం రిలీజ్ కానుంది" అని చిత్రయూనిట్ పేర్కొంది. ఈ సినిమాకు సంగీతం: గౌరహరి, సహ నిర్మాత: వివేక్ కూచిభొట్ల, క్రియేటివ్ ప్రొడ్యూసర్: కృతీ ప్రసాద్.


# సినిమా అవకాశం ఇస్తాం.. కానీ దానికి ఒప్పుకోవాలి అని అడిగారు.. టాలీవుడ్‌పై నటి షాకింగ్ కామెంట్స్



కింగ్ అక్కినేని నాగార్జున ప్రధాన పాత్రలో నటించిన వైల్డ్‌డాగ్ సినిమా తో నటి సయామీ ఖేర్ టాలీవుడ్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. దీనికి ముందే సాయిధరమ్ తేజ్ హీరోగా నటించిన రేయ్ సినిమాలో సయామీ నటించినా అనుకున్నంత పాపులారిటీ రాలేదు. ప్రస్తుతం తెలుగు, హిందీ సహా అనేక భాషల్లో సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్నారు. ఇదిలా ఉండగా సయామీ ఖేర్ తెలుగు చిత్ర పరిశ్రమపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ఆమె ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు చేశారు. కెరియర్ ఆరంభంలో ఎదుర్కొన్న విషయాలు పంచుకున్నారు. 'అప్పుడు నాకు 19 ఏళ్ల వయస్సు ఉంటుంది. ఓ తెలుగు సినిమాలో పాత్ర కోసం నాకు కాల్ చేశారు. మంచి పాత్ర అని.. మీరే చేయగలరు అని మాట్లాడారు. కానీ కొన్ని విషయాల్లో కాంప్రమైజ్ కావాల్సి ఉంటుందని పరోక్షంగా అడిగారు. అయితే నాకు కాల్ చేసి మాట్లాడింది ఒక మహిళ. మహిళ నుంచి ఇలాంటి కాల్ నేను ఎక్స్‌పెక్ట్ చేయలేదు. అలాంటి అవకాశాలు నాకేం వద్దు. నా టాలెంట్‌కు తగిన పాత్రలు వచ్చినప్పుడు చేస్తా అని ఫోన్ పెట్టేసా' అని సయామీ ఖేర్ చెప్పుకొచ్చారు. కాగా, సినీ పరిశ్రమలో కాస్టింగ్ కౌచ్ అనేది ఎప్పటినుంచో చర్చనీయాంశంగానే ఉంది. రోజుకో నటి దీనిపై మాట్లాడుతూనే ఉంటారు. తాజాగా సయామీ ఖేర్ మాటలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# ఆ సినిమా చూసి హీరోయిన్ అవ్వాలని ఫిక్స్ అయ్యా..

తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న హీరోయిన్ అదితి శంకర్ ఇంట్రెస్టింగ్ విషయాలు పంచుకుంది. మీరు తెలుగులో చూసిన ఫస్ట్ మూవీ ఏంటీ అని యాంకర్ ప్రశ్నించగా.. అదితి శంకర్ స్పందిస్తూ.. 'నేను చాలా సినిమాలు చూశాను. అయితే.. థియేటర్‌లో మొట్టమొదటిసారి చూసిన తెలుగు చిత్రం మాత్రం మగధీర. ఆ టైమ్ నాకు ఆ చిత్రం గూస్ బంప్స్ అనిపించింది. అందులో ప్రతి సీన్ కూడా నేను చాలా ఎంజాయ్ చేశాను. అలాగే.. ఇలాంటి ఒక సీన్ నా లైఫ్‌లో కూడా రావాలి అనుకున్నాను. అప్పుడే నేను అనుకున్న హీరోయిన్ అవ్వాలని. అలాగే ప్రతి సినిమా చూసినప్పుడు అందులో నన్ను నేను చూసుకునేదాన్ని' అంటూ చెప్పుకొచ్చింది.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# సీఎస్‌కేపై రాజస్థాన్ ఘన విజయం

ఛేదనను ధాటిగా ఆరంభించి, మధ్యలో గాడి తప్పడం ద్వారా ఈ సీజన్లో చాలా మ్యాచ్‌లను దూరం చేసుకున్న రాజస్థాన్ రాయల్స్.. మంగళవారం నామమాత్రపు మ్యాచ్‌లో చెన్నైపై నిలకడగా ఆడి 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. యువ ఓపెనర్లు వైభవ్ సూర్యవంశీ (57; 33 బంతుల్లో 4×4, 4×6), యశస్వి జైస్వాల్ (36; 19 బంతుల్లో 5×4, 2×6) మెరుపులకు సంజు శాంసన్ (41; 31 బంతుల్లో 3×4, 2×6) కెప్టెన్ ఇన్నింగ్స్ తోడవడంతో 188 పరుగుల లక్ష్యాన్ని 17.1 ఓవర్లలోనే 4 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. ధ్రువ్ జురెల్ (31 నాటౌట్; 12 బంతుల్లో 2×4, 3×6) కూడా సత్తా చాటాడు. మొదట చెన్నై 8 వికెట్లకు 187 పరుగులు చేసింది. ఆయుష్ మాత్రే (43; 20 బంతుల్లో 8×4, 1×6), డెవాల్డ్ బ్రెవిస్ (42; 25 బంతుల్లో 2×4, 3×6), శివమ్ దూబె (39; 32 బంతుల్లో 2×4 2×6) రాణించారు. రాజస్థాన్ బౌలర్లలో 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' ఆకాశ్ మధ్వాల్ (3/29), యుధ్వీర్ సింగ్ (3/47) మెరిశారు.





**వైభవ్ 57**

రాయల్స్ అలవోకగా..: 188 పరుగుల లక్ష్యం పెద్దదే అయినా.. రాయల్స్ ఓపెనర్ల దూకుడుతో అది చిన్నదైపోయింది. ఆరంభంలో జైస్వాల్ చెలరేగిపోతే.. అతను ఔటయ్యాక వైభవ్ అందుకోవడంతో చెన్నై బౌలర్లకు చుక్కలు కనిపించాయి. అన్షుల్ కాంబోజ్ వేసిన రెండో ఓవర్లో సిక్సర్ బాదిన జైస్వాల్.. ఖలీల్ వేసిన మూడో ఓవర్లో 4, 4, 6, 4తో రెచ్చిపోయాడు. అతణ్ని తర్వాతి ఓవర్లో కాంబోజ్ ఔట్ చేసినా.. చెన్నైకి ఉపశమనం లేకపోయింది. కెప్టెన్ సంజు శాంసన్‌తో కలిసి వైభవ్ రాయల్స్‌ను తిరుగులేని స్థితికి తీసుకెళ్లాడు. తన శైలికి విరుద్ధంగా ఆరంభంలో ఆచితూచి ఆడిన వైభవ్.. స్పిన్నర్ నూర్ వేసిన 6, 4, 4 బాది టాప్ గేర్ అందుకున్నాడు. ఇక అతణ్ని ఆపడం చెన్నై బౌలర్ల వల్ల కాలేదు. మరో ఎండ్‌లో శాంసన్ కూడా సమయోచితంగా షాట్లు ఆడడంతో 13 ఓవర్లకు రాజస్థాన్ 134/1తో లక్ష్యం దిశగా సాగింది. వైభవ్ 27 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేశాడు. అశ్విన్ ఒకే ఓవర్లో శాంసన్, వైభవ్‌లను ఔట్ చేసినా.. పరాగ్ (3) సైతం ఎంతోసేపు నిలవకపోయినా రాయల్స్‌కు ఇబ్బంది లేకపోయింది. సాధించాల్సిన రన్‌రేట్ అదుపులోనే ఉండడంతో జురెల్ స్వేచ్ఛగా బ్యాట్ ఝుళిపించి చెన్నైకి అవకాశం లేకుండా చేశాడు. 17 బంతులుండగానే రాయల్స్ ఛేదన పూర్తయింది.

**ఆకాశ్ 3/29**

మెరిసిన ఆ ముగ్గురూ..: మొదట టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన చెన్నై.. ఓవైపు క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోతున్నా, మరోవైపు వేగంగా పరుగులు సాధిస్తూ మెరుగైన స్కోరు సాధించింది. ఈ సీజన్లో ఆలస్యంగా జట్టులోకి వచ్చి అదరగొడుతున్న ఆయుష్ మాత్రే, డెవాల్డ్ బ్రెవిస్ మరోసారి మెరుపులు మెరిపించారు. శివమ్ దూబె సైతం కీలక ఇన్నింగ్స్ ఆడాడు. అయితే ఆరంభం, ముగింపులో మాత్రం రాజస్థాన్ బౌలర్లదే పైచేయి అయింది. పేలవ ఫామ్‌లో ఉన్న కాన్వే (10)తో పాటు తన తొలి మ్యాచ్‌లో విధ్వంసక ఇన్నింగ్స్ ఆడిన ఉర్విల్ పటేల్ (0)లను వరుస బంతుల్లో ఔట్ చేసిన యుధ్వీర్.. చెన్నైకి చెక్ పెట్టాడు. అశ్విన్ (13), జడేజా (1) సైతం ఎంతోసేపు నిలవలేకపోయారు. కానీ ఆయుష్ మాత్రే ఆరంభం నుంచే చెలరేగి ఆడడంతో స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. ఎనిమిదో ఓవర్లో అయిదో వికెట్ కోల్పోయే సమయానికే చెన్నై 78 పరుగులు చేసింది. ఈ దశలో బ్రెవిస్, దూబె కొంచెం ఆచితూచి ఆడడంతో స్కోరు వేగం కొంత తగ్గింది. కానీ కుదురుకున్నాక బ్రెవిస్ భారీ షాట్లు ఆడుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. దూబె కూడా వేగం పెంచడంతో 13 ఓవర్లకు 133/5తో మెరుగైన స్థితికి చేరుకుంది. వీరి ఊపు చూస్తే చెన్నై సులువుగా 200 దాటేస్తుందనిపించింది. కానీ బ్రెవిస్ ఔటయ్యాక స్కోరు వేగం తగ్గింది. ఆకాశ్ మధ్వాల్ పొదుపుగా బౌలింగ్ చేయడంతో పాటు బ్రెవిస్, దూబెలను ఔట్ చేసి.. సీఎస్కే 200 ఆశలకు గండికొట్టాడు. చివరి 3 ఓవర్లలో చెన్నై 3 వికెట్లు కోల్పోయి 17 పరుగులే చేయగలిగింది. ధోని (16; 17 బంతుల్లో 1×6) చాలాసేపు క్రీజులో ఉన్నా ధాటిగా ఆడలేకపోయాడు.

**చెన్నై ఇన్నింగ్స్:** ఆయుష్ మాత్రే (సి) మఫాకా (బి) తుషార్ 43; కాన్వే (సి) పరాగ్ (బి) యుధ్వీర్ 10; ఉర్విల్ (సి) మఫాకా (బి) యుధ్వీర్ 0; అశ్విన్ (సి) హెట్‌మయర్ (బి) హసరంగ 13; జడేజా (సి) జురెల్ (బి) యుధ్వీర్ 1; బ్రెవిస్ (బి) మధ్వాల్ 42; దూబె (సి) జైస్వాల్ (బి) మధ్వాల్ 39; ధోని (సి) తుషార్ (బి) మధ్వాల్ 16; అన్షుల్ నాటౌట్ 5; నూర్ నాటౌట్ 2; ఎక్స్‌ట్రాలు 16 మొత్తం: (20 ఓవర్లలో 8 వికెట్లకు) 187; వికెట్ల పతనం: 112, 212, 368, 470, 578, 6137, 7180, 8185; బౌలింగ్: తుషార్ దేశ్‌పాండే 40331; యుధ్వీర్ 40473; మఫాకా 20220; హసరంగ 40271; రియాన్ పరాగ్ 20260; ఆకాశ్ మధ్వాల్ 40293

**రాజస్థాన్ ఇన్నింగ్స్:** యశస్వి (బి) కాంబోజ్ 36; వైభవ్ (సి) జడేజా (బి) అశ్విన్ 57; శాంసన్ (సి) బ్రెవిస్ (బి) అశ్విన్ 41; పరాగ్ (బి) నూర్ అహ్మద్ 3; జురెల్ నాటౌట్ 31; హెట్‌మయర్ నాటౌట్ 12; ఎక్స్‌ట్రాలు 8 మొత్తం: (17.1 ఓవర్లలో 4 వికెట్లకు) 188; వికెట్ల పతనం: 137, 2135, 3138, 4158; బౌలింగ్: ఖలీల్ 30350; అన్షుల్ కాంబోజ్ 30211; అశ్విన్ 40412; నూర్ అహ్మద్ 30421; పతిరన 2.10220; జడేజా 20270

# 2 ఏళ్ల తర్వాత భారత టీ20

జట్టులోకి డేంజరస్ డైనోసార్ రీఎంట్రీ? గత కొంతకాలంగా కేఎల్ రాహుల్ ప్రదర్శన చాలా బాగుంది. ఈ కారణంగా, సెలక్షన్ కమిటీ మరోసారి అతని పేరును టీ20 జట్టుకు పరిగణించాలని యోచిస్తోంది. ఆగస్టు 26 నుంచి 31 వరకు బంగ్లాదేశ్‌తో భారత్ 3 ౨20 మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. ఐపీఎల్ 2025 ఉత్కంఠగా మారింది. ఈ సీజన్‌లో చాలా మంది ఆటగాళ్ళు అద్భుతంగా బ్యాటింగ్ చేస్తున్నారు. ఇందులో అనుభవజ్ఞుడైన కేఎల్ రాహుల్ పేరు కూడా ఉంది. ప్రస్తుత సీజన్‌లో, రాహుల్ తన జట్టు ఢిల్లీ క్యాపిటల్స్‌లో అత్యంత విజయవంతమైన బ్యాట్స్‌మన్‌గా మారాడు. ఆదివారం గుజరాత్ టైటాన్స్‌పై అద్భుతమైన సెంచరీ సాధించి, 112 పరుగుల అజేయ ఇన్నింగ్స్ ఆడాడు. దీనికి ముందు కూడా కొన్ని అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఈ ప్రదర్శన చూసి, సెలెక్టర్లు రాహుల్‌కు భారత టీ20 జట్టులో మరోసారి అవకాశం ఇవ్వాలని ఆలోచిస్తున్నారు. ఆగస్టులో బంగ్లాదేశ్‌తో జరిగే టీ20 సిరీస్‌కు రాహుల్ పేరును పరిశీలిస్తున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. కేఎల్ రాహుల్ ఒకప్పుడు మూడు ఫార్మాట్లలో భారత్ తరపున రెగ్యులర్ ఆటగాడిగా ఉన్న సంగతి తెలిసిందే. అయితే, 2022 సంవత్సరంలో జరిగిన




టీ20 ప్రపంచ కప్ నుంచి, రాహుల్‌కు సెలెక్టర్లు పొట్టి ఫార్మాట్‌లో అవకాశం ఇవ్వలేదు. రెండున్నర సంవత్సరాల తర్వాత, అతను ఇప్పుడు తిరిగి రావచ్చు అని తెలుస్తోంది. రాహుల్ తన చివరి టీ20ఈ మ్యాచ్‌ను ఇంగ్లాండ్‌తో అడిలైడ్‌లో ఆడాడు. అది టీ20 ప్రపంచ కప్ సెమీఫైనల్ మ్యాచ్. గత కొంతకాలంగా కేఎల్ రాహుల్ ప్రదర్శన చాలా బాగుంది. ఈ కారణంగా, సెలక్షన్ కమిటీ మరోసారి అతని పేరును టీ20 జట్టుకు పరిగణించాలని యోచిస్తోంది. ఆగస్టు 26 నుంచి 31 వరకు బంగ్లాదేశ్‌తో భారత్ 3౨20 మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. రాహుల్ టీ20 అంతర్జాతీయ కెరీర్‌ను పరిశీలిస్తే, అతను 72 మ్యాచ్‌లు ఆడాడు. ఈ సమయంలో, అతను 68 ఇన్నింగ్స్‌లలో 37.75 సగటు, 139.12 స్ట్రైక్ రేట్‌తో 2265 పరుగులు చేశాడు. అతని బ్యాట్ నుంచి 2 సెంచరీలు, 22 అర్ధ సెంచరీలు కనిపించాయి. Iూా 2025లో కేఎల్ రాహుల్ బ్యాటింగ్ ప్రదర్శన గురించి మాట్లాడుకుంటే, అతను వేర్వేరు స్థానాల్లో బ్యాటింగ్ చేశాడు. అలాగే, అన్ని స్థానాల్లో రాణించాడు. రాహుల్ 11 మ్యాచ్‌ల్లో 11 ఇన్నింగ్స్‌ల్లో 61.62 సగటుతో 493 పరుగులు చేశాడు. ఈ కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ 148.04 స్ట్రైక్ రేట్‌తో ఈ పరుగులు చేశాడు. ఈ కాలంలో, అతను ఒక సెంచరీ, 3 అర్ధ సెంచరీలు కూడా చేశాడు.

## అభిషేక్‌తో ఓవరాక్షన్..

# దిగ్వేష్‌పై సస్పెన్షన్ వేటు..

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్‌లో ఆరంభం నుంచి లక్నో ఆటగాడు దిగ్వేష్ రాఠీ వివాదాలకు కేంద్రంగా ఉంటున్నాడు. వికెట్ తీసిన ప్రతీసారి అతను నోట్‌బుక్ స్టైల్‌లో సెలబ్రేషన్ చేసుకొని ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్‌కి ఆగ్రహం తెప్పించాడు. ఎన్నిసార్లు ఫైన్ వేసిన అతడు తన తీరును మాత్రం మార్చుకోలేదు. తాజాగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌తో అభిషేక్ శర్మ వికెట్ తీసిన దిగ్వేజ్ ఇంకాస్త మితిమీరి ప్రవర్తించాడు. దీంతో అతనిపై ఒక మ్యాచ్ సస్పెన్షన్ వేటు పడిరది. ఈ సీజన్‌తో ఆరంగేట్రం చేసిన 23 ఏళ్ల దిగ్వేష్.. సీజన్ ఆరంభం నుంచి ఏ ఆటగాడి వికెట్ తీసిన నోట్‌బుక్‌లో రాసుకుంటున్నట్లు సైగ చేస్తూ సెలబ్రేట్ చేసుకుంటున్నాడు. దీని కారణంగా దిగ్వేష్ ఐపిఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ని ఉల్లంఘించి చాలాసార్లు గవర్నింగ్ కౌన్సిల్ ఆగ్రహానికి గురయ్యాడు. దీంతో జరిమానాలతో గవర్నింగ్ కౌన్సిల్ మొట్టికాయలు వేసిన దిగ్వేష్ తీరులో మార్పు రాలేదు. తాజాగా సన్‌రైజర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అభిషేక్ వికెట్ తీసిన దిగ్వేష్ సెలబ్రేష్‌లో ఓవరాక్షన్ చేశాడు. చేతితో వెళ్లిపో అంటూ అభిషేక్‌కి సైగలు చేశాడు. అభిషేక్ కూడా అతని సహనాన్ని కోల్పోయి.. సీరియస్ అయ్యాడు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. అంపైర్లు, తోటి క్రీడాకారులు సర్ది చెప్పడంతో ఇద్దరు వెనక్కి తగ్గారు. మ్యాచ్ అనంతరం అభిషేక్ మాట్లాడుతూ.. దిగ్వేష్‌తో మాట్లాడానని.. ప్రస్తుతం అంతా సద్దుమణిగి కూల్ అయిపోయాం అని చెప్పాడు. కానీ, నిబంధనలు ఉల్లంఘించినందుకు దిగ్వేష్‌పై ఒక మ్యాచ్ సస్పెన్షన్.. ప్రతిస్పందించినందుకు అభిషేక్‌కి మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత, ఒక డీమెరిట్ పాయింట్ విధించారు.



# కాసుల వర్షం కురిపిస్తే.. ఫ్రాంచైజీని కన్నీళ్లు పెట్టించిన ఘనుడు

11 ఇన్నింగ్స్‌లలో 135 పరుగులు చేయడం గమనించదగ్గ విషయం. అందులో అతని సగటు 12.27గా ఉంది. అలాగే, స్ట్రైక్ రేట్ 100గా మారింది. ఈ పేలవ ప్రదర్శనను బట్టి చూస్తే, వచ్చే ఏడాది కూడా నూాG అతన్ని నిలుపుకునే అవకాశం తక్కువగా ఉంటుంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్‌కు ఒక పీడకల లాంటిది. అతను బ్యాట్స్‌మన్‌గా, కెప్టెన్‌గా ఘోరంగా విఫలమయ్యాడు. ఐపీఎల్ మెగా వేలం చరిత్రలోనే అత్యధిక ధరకు అమ్ముడైన ఈ ఆటగాడి పేలవ ప్రదర్శన అందరినీ నిరాశపరిచింది. తన బ్యాటింగ్ కారణంగా, రిషబ్ పంత్ లక్నోకి అతిపెద్ద స్కామ్ అని నిరూపించుకున్నాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 ఉత్సాహం ముగియడానికి మరికొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. సీజన్ ఫైనల్ జూన్ 3న జరుగుతుంది. కానీ, ఇప్పటి వరకు లక్నో సూపర్ జెయింట్స్ బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ తన బ్యాట్‌తో మ్యాజిక్‌ను చూపించలేకపోయాడు. అతను తన చివరి 12 మ్యాచ్‌ల్లో 11 ఇన్నింగ్స్‌లలో ఒకే ఒక అర్ధ సెంచరీ మాత్రమే సాధించాడు. ఇది కాకుండా, అతను రెండు మ్యాచ్‌ల్లో ఖాతా తెరవకుండానే తన వికెట్ కోల్పోయాడు. ఈ ప్రదర్శనతో, అతను రూ. 27 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసిన తర్వాత అంచనాలను అందుకోలేకపోయాడు. సోమవారం సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా రిషబ్ పంత్ బ్యాట్ మౌనంగా ఉంది. రిషబ్ పంత్ తన ధరను సమర్థించుకోవడంలో విఫలమయ్యాడు. వరుసగా పరాజయాల కారణంగా, రిషబ్ పంత్ విమర్శలతోపాటు అనేక ప్రశ్నలను ఎదుర్కొంటున్నాడు. ఇప్పటివరకు చాలా మంది గొప్ప ఆటగాళ్ళు అతని ఫామ్‌పై ప్రశ్నలు లేవనెత్తారు. ఈ 27 ఏళ్ల ఈ బ్యాట్స్‌మన్ గత సీజన్‌లో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు. ఒక సంవత్సరం తర్వాత నూాG లోకి తిరిగి వచ్చిన అతను 13 మ్యాచ్‌ల్లో 40.54 సగటుతో 445 పరుగులు చేయగలిగాడు. ఈ కాలంలో, రిషబ్ పంత్ కూడా 3 అర్ధ సెంచరీలు సాధించగలిగాడు. అతని ఆటతీరును చూసి ముగ్ధుడైన లక్నో యజమాని సనీవ్ గోయెంకా ఐపీఎల్ 2025 మెగా వేలంలో అతనిని కొనుగోలు చేయడానికి రూ.27 కోట్లు ఖర్చు చేశాడు. అయితే, అతని ప్రదర్శన విఫలం కావడంతో పంత్



కొనుగోలు ఓ భారీ తప్పిదంలా మారింది. రిషబ్ పంత్ 11 ఇన్నింగ్స్‌లలో 135 పరుగులు చేయడం గమనించదగ్గ విషయం. అందులో అతని సగటు 12.27గా ఉంది. అలాగే, స్ట్రైక్ రేట్ 100గా మారింది. ఈ పేలవ ప్రదర్శనను బట్టి చూస్తే, వచ్చే ఏడాది కూడా నూాG అతన్ని నిలుపుకునే అవకాశం తక్కువగా ఉంటుంది. దీనికి ముందు అతను ఢిల్లీ క్యాపిటల్స్‌లో భాగం అని తెలిసిందే. అతను ఎనిమిది సంవత్సరాలు ఈ ఫ్రాంచైజీకి ప్రాతినిధ్యం వహించాడు. లక్నోతో పాటు, ఢిల్లీకి కూడా కెప్టెన్‌గా వ్యవహరించాడు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in